కొండదిగువనుగల తిరుపతి యొక చిన్ననగరము. నత్రిమునుండి కొండమెట్లు చెంతకు రెండుమైళ్ల దూరముండును. మెట్లెక్కుట కారంభించినది మొదలు దేవాలయమునకు ఏడుమైళ్ల దూరముండును. శ్రీవేంకటేశ్వర పెరుమాళ్ల స్థానమగు తిరుపతిదేవాలయము మేడుకొండలపై నున్నది. ఏడుకొండలకును, చుక్కలపర్వతమనియు, మోకాళ్ల పర్వతమనియు, శేషపర్వతమనియు, మొదలుగాగల పేళ్లు గలవు. ముందుగా నవరోహణముచేయు మెట్లు మిక్కిలి దుర్ఘటముగానుండును. కొండలెక్కినతరువాత కొంతవఱకు సమప్రదేశముగలదు. భక్తులు వేంకటేశ్వరధ్యానము గావించుకొనుచు శ్రమదమాదులకోర్చి మెట్లో పైకెగబ్రాకుదురు. [illegible]లులు, ధనవంతులు, సుకుమారులు, ధనము వెచ్చించి డోలీలపై కొండయెక్కవచ్చును. కాని, డోలీలపై ప్రయాణము చేయువారికి నడచుటయే సుఖమనియు, నడచి కొండయెక్కువారికి డోలీలపై సుఖమేమోయనియు ననిపించును.


విష్ణుభక్తులందఱకు బ్రత్యక్షదైవమని ప్రఖ్యాతినహించి, మ్రొక్కులిడి ముడుపులు చెల్లించు వారికోర్కెలు, శీఘ్రము దీర్చి, ముడుపుకట్టిననాటినుండి కానుకలపై వడ్డీ వసూలుచేయు సామర్థ్యముగలుగుటచే వడ్డికాసులవాఁడని ప్రసిద్ధినడసి, శరీరమానసరోగములను మాన్పు వైద్యుఁడయి, భక్తులను ముక్తులుగావించు శక్తిమంతుఁడయి, నామరూపములు లేనివాఁడయ్యు భక్తులు ధరించు నామమే తనరూపమన్నవిధమున విస్పష్టదైవమగు శ్రీవేంకటేశ్వరస్వామి, నాస్తికులను సహిత మాస్తికులనుగావించు ప్రభావము కలవాఁడని భక్తుల దృఢసమ్మకము. ఇట్టి తిరుపతివేంకటేశ్వరస్వామి మిక్కిలి భాగ్యవంతుఁడు. జమీందారుఁడు. వీనికి

అలివేలు మంగతాయారు దేవాలయము. సరోవరము, తిరుపతి.



RAMA PRESS VIZAG.

కపిలతీర్థము, తిరుపతి.



గల రత్నాలంకారముల విలువ చెప్పదరముగాదు. వీనిమహిమల పై నమ్మకముగలుగుటచే కోర్కెలు సఫలముగావించుకొన్న భక్తులు ప్రతిదినము నెన్నోచోట్లనుండి యాత్రికులవచ్చి యాజన్మాంతము పుణ్యపాత్రులమని తలంచుకొనుచుందురు.

పట్టణమున కుత్తరముగా నొకమైలు దూరమునందున్న కపిలతీర్థమున స్నానముచేసి యావెన్క తీర్థవాసులు కొండయెక్కి శ్రీవేంకటేశ్వరుని దర్శింతురు. లక్ష్మివారము, శుక్రవారములయందు దైవదర్శనముచేయించుటకు తలకొక రూపాయచొప్పున పుచ్చుకొందురు. తక్కినవారములయందేమియు పుచ్చుకొనఁబడదు. కొండదిగువ మెట్లనుండి దేవాలయమువఱకేడుమైళ్ల దూరమున విద్యుద్దీపములు ప్రతిరాత్రియు వెలుఁగుచుండును గనుక, రాత్రి చల్లబాటువేళ కొండమెట్లు మెల్లగా యెక్కవచ్చును. చందనతరు, రక్తచందనతరు ఖండములపై చెక్కిన పిల్లల యాటబొమ్మలు, రాగి, ఇత్తడి రేకులపై చెక్కిన దేవతావిగ్రహములు, సానరాతి పలకలు, తిరుపతియం దపరిమితముగా దొరకును.

కొండపై గల పాపనాశనమను ధారయందు స్నానముచేయుదురు. కొండదిగిన వెనుక అలివేలు మంగాపురము దర్శింతురు. ఇట్టి పెద్దక్షేత్రములగూర్చి పెక్కుసంగతులు క్షేత్రమాహాత్మ్యములను జదివి తెలిసికొననగును.

కాళహస్తి.

కాళహస్తి ప్రసిద్ధక్షేత్రరాజములలో నొకట్టి. ఇచ్చట శ్రీకాళహస్తీశ్వరునకు మహాశివరాత్రినాఁడు గొప్పయుత్సవము జరుగు

ను. నాఁ డుపవాసజాగరణములు సల్పి భక్తితో సత్కాలక్షేపము జేయు కాళహస్తి యాత్రికులకు శివలింగరూపధారియగు భగవంతుఁడు కొంగుబంగారమని పరమభక్తుల దృఢమయిన నమ్మకము. ఇతఁడే వాయులింగరూపమున నిచ్చట నున్నాఁడు.

ఈక్షేత్రమాహాత్మ్యమును వెల్లడించు గ్రంథములలో తెనుఁగుభాషయం దుత్కృష్టమయినవి, మహాకవి ధూర్జటి ప్రణీతమగు శ్రీ కాళహస్తీశ్వరశతక మొక్కటియు, శ్రీ కాళహస్తి మాహాత్మ్యమను మహాప్రబంధమునునై యున్నవి.

శా॥ దంతంబుల్పడనప్పుడే తనువునం దారూఢియున్నప్పుడే
కాంతాసంఘము రోయనప్పుడె జరాక్రాంతంబు గానప్పుడే
వింతల్మేన జరింపనప్పుడె కురుల్వెల్లగానప్పుడే
చింతింపన్వలె నీపదాంబుజములన్ శ్రీకాళహస్తీశ్వరా॥

శా॥ ఈసంసార పయోధిలోఁబడి మే మీఁదీది దేహంబుపై
నాసల్మానక తేలుచు న్మునుఁగుచుం బ్రాణప్రయాణావస్థా
యాసంబుల్ శతసంఖ్యలోర్చితిమి దేవా! మమ్మురక్షింపవే మి
థ్యాసౌఖ్యంబులు చాలు, నిత్యసుఖమిమ్మా యంచు ప్రా
ర్థించెదన్॥

ఇట్టి పద్యరత్నములతో నిండియున్న రత్నాకర సాహిత్యము లగు నీరెండు గ్రంథములు, భక్తిపరులును సారస్వతప్రియులును జదివి యానందింపఁదగినవి.

శ్రీ కాళహస్తి మాహాత్మ్య కథాసంగ్రహము యాత్రికులకు పుగా నుండునను దలంపున వ్రాయుచున్నాము. త్రేతాయుగాంతమున నొక్క కాళసర్పము భక్తితో పాతాళమునుండి దివ్యభూ

ణిక్యములను దెచ్చి ప్రతిదిన పాత్రఃకాలమునను శివునియర్చనలు చేయుచుండ, కొంతకాలము చనినవెనుక ద్వాపరయుగ పారంభ మున హస్తి శ్రేష్ఠమొందు శంకరు నచ్చట గొల్వగావచ్చి, శేతకీ నదిలో స్నానముచేసి, అరవులు, కొలఁకులు, దిరిగి, మాలూర శాఖలు, తెల్లచామరలు, ఎఱ్ఱచామరలు, నల్లకలువలు, గీసికొని వచ్చి, కాళఫణియర్చించిన మణులనుద్రోసి, తొండముతోఁబీల్చి తెచ్చిన జలములచే దక్షిణా కైలాసనాథుఁడగు శివునభిషేకించి, పూజలుచేసి పోవుచుండుటయు, మఱునాఁడు శివునిదర్శింపవచ్చిన కాళసర్పమదిగాంచి అలుకలు, శేషలు దేవునిపై నెవ్వఁడుంచి రత్న ములను ద్రోసివేసెనోయని కోపగించి మరల నెప్పటియట్ల సర్పర త్న ములతో శివుని యర్చనలుచేసిపోఁగా దంసలాలచే నెవ్వఁడీ శంభులింగమును గప్పి మృదుసౌరభ రామణీయకి పుష్పలతోడు లను గొలఁగించి యపకృతిచేసెనని హస్తియు మనంబులో మిక్కి లి క్రోధముగల్గించుకొని, ప్రతిదిన మదేవిధముగా శాపమును, హస్తియు, గాంచి రోషించి యొకనాఁడు, నదేభము శివుని పూ జించునెడ కాళసర్పము గనిపెట్టి తొండపు రంధ్రమునుండి దంతా వళ కుంభస్థల భాగమునఁ బ్రవేశించి లోపలనుండి బాధింపఁదొ డంగెను. హస్తియు నాబాధకోర్వజాలక యనేకోపాయములాలో చించి నివ్వులమని దెలిసికొని, పామునుజంపి తాఁజచ్చుటయే మార్గమని నిశ్చయించి, యచ్చటకు చేరువఁగల కొండచరియభా గంబున నుద్దండవేగమున కుంభస్థలము ఢీకొల్పి లోపలిపాము తు త్తునియలుగాఁ గాఁదన కుంభస్థలముపగిలి మిక్కుటై రక్తపుమను పుగట్ట నారెండును దత్క్షణమే మృతినందె, తమతమ భక్తిప్రభావ ములచేతను, మృతిజెందిన స్థలమాహాత్మ్యమువలనను వెంటనే

రుద్రగణాకారములు గైకొని, పార్వతీపరమేశ్వరు లిద్దరు వానికిఁ బ్రత్యక్షమై మోక్షమిచ్చిరి. కాళము, హస్తియు, ముక్తి నందిన చోటగుటచే శ్రీకాళహస్తి యని యిప్పటికి నామోపేతప్రసిద్ధస్థానము దివ్యక్షేత్రమై సువర్ణముఖీతరమున నెలసియున్నది.


తుంగభద్రానది.

శా॥ గంగాసంగమ మిచ్ఛగించునె మదిం, గావేరిదేవింగా
నంగీకారమొనర్చునే, యమునతో నానందముం గాంచునే,
రంగత్తుంగ తరంగహస్తముల నారత్నాకరేంద్రుం డసీ
యంగంబంటి సుఖించునేని గుణభద్రా తుంగభద్రానదీ॥

అని సరసకవితాసనాథుండగు తెనాలి రామకృష్ణకవి పుంగవునిచేఁ బాండురంగ మాహాత్మ్యమునఁ బొగడఁబడిన తుంగభద్రా నదియందు స్నానము మిక్కిలి పుణ్యప్రదము. దేవాలయాములు, కట్టడములు, పట్టణములు, జనసమూహములు జూచి కొంచెము విసుగుదలచే భారవహమైన మనస్సునకు యాత్రికులకిచ్చోటను, ముందటి మకాముగల కృష్ణయందును, గభీరనదీప్రవాహ జలావగాహన, సైకతస్థల విజనరామణీయక, మనోహర సృష్టివైచిత్ర్య విలోకన సౌఖ్యములచే, అటు విడుపువలె మనస్సు నిర్మలానందము నొందుననుటకు సందేహములేదు.

ఈ తుంగభద్రా నదీతీరముననే పాశ్చాత్య యాత్రికుల కద్భుతానందములు సమకూర్చిన, ప్రఖ్యాత ఆంధ్రకవి పుంగవుండైన శ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యమునకు ముఖ్యపట్టణమగు విజ

శివరాత్రినాటి రథోత్సవము, కాళహస్తి.



RAMA PRESS VIZAG

చంద్రభాగానది, పండరీపురం.



RAMA PRESS, . ZAG.

యనగరము (హాంపీ) ఇచ్చటికి కరునది మైళ్ల దూరములో నుండెను. ఇప్పుడు శిథిలావస్థలోనున్న యీగ్రామమొకప్పుడు మహావైభ వముగల పెద్దనగరముగా నుండెనని కన్నులార జూచిన పరదేశ యాత్రికులు వ్రాసియున్నారు.

తుంగభద్రానదీ స్టేషనునకు సుమారు తొమ్మిదిమైళ్ల దూరము లో "మంత్రాలయము" అనుబడు "మంచాల్ల" యనుచు ప్రఖ్యాతి వహించిన రాఘవేంద్రస్వామి గుడి కలదు.

కృష్ణ.

మనమేగిపోవు స్టేషనులలో నొకటియగు పండరీపుర మునకుఁ బ్రవహించు చంద్రభాగయను నామాంతరముగల భీమానదియు, బాలఘాటను ప్రవహించిన పిమ్మట రాజవాడ చెంతకు తెనుగుదేశ మరుగు డించిన కృష్ణానదియు, ఈ కృష్ణారైల్వేస్టేష ను సమీపమునఁ గలియుచున్నవి. నదులు రెండును గలసిన పవిత్రదేశమున స్నానమాడిన తీర్థవాసులకు మిగుల పుణ్యము. ముప్పదియారు స్తంభములపైఁ గట్టఁబడిన యిచ్చటి కృష్ణపై వంతెన చూడఁదగినది. ఇది సుమారు ఫర్లాంగుల పొడవున్నది. స్నాన మునకు భోజనమునకు సదుపాయముగా నటకిని స్టేషనునకు చేరు వగనే మంచి ధర్మశాల గలదు.

పండరీపురం.

కురుదువాడీజంక్షను వద్ద పెద్దబండిదిగి కొంచెము దూరములో వేచియున్న చిన్నరైలుబండిపై నెక్కి తీర్థయాత్రాపరులు పండరీ

పురమునఁగల పాండురంగని దివ్యక్షేత్రమునకేగవలయును. ఇది బొంబాయి రాజధానిమొదలగు నుత్తర పశ్చిమదేశవాసులకేగాక తెనుఁగువారికి సహితము గౌరవనీయమగు ప్రఖ్యాతక్షేత్రము. పండరీపురీశుని సేవలుజేసి మోక్షముగన్న పతివ్రతయగు సక్కు-బాయి చరిత్రమందఱకును దెలిసినదే.

దర్శన స్నాన పూజనములచేత కలుషములు బోనాడు దివ్య క్షేత్రమని పాండురంగమాహాత్మ్యమున నిది శ్లాఘింపఁబడినది. అందే రామకృష్ణకవి యీక్షేత్రమునుగూర్చి యిట్లు వర్ణించియున్నాఁడు. "ఆది కల్పంబునందలి పదునేనిమిదవ ద్వాపరంబునందు కందువ శతానందాది బృందారక సందోహ కిరీటకోటి మాణిక్య మయూఖచ్ఛటాటోపారోప మహనీయచరణ సరోరుహుండగు పుండరీకాక్షుండు పాండురంగాహ్వయంబునం బుండరీకుండను నొక్క భూసుర పుండరీకునకుఁ బ్రత్యక్షంబై భక్తసన్నుతంబునం దక్షేత్రతీర్థంబులకుఁ బౌండరీకంబులను నామకల్పనంబొనరించి యీ చతుర్భుజుండు నేఁడు నచ్చోటన యున్నవాఁడు."

పండరీపురమొక చిన్నపట్టణము. విశాలమగు పెద్ద సత్రశాలలు గలవు. ఇదిమొదలు హిందీమాట్లాడుదేశము ప్రారంభమగును. దక్షిణదేశ భోజనమునకు ఉత్తర పశ్చిమదేశభోజనమునకు చాల భేదముండును.

చంద్రభాగయను నదియందు స్నానముచేసి కొంచెము దూరములోనున్న పాండురంగవిఠలుని దేవాలయమున నిండు విగ్రహమునకు మ్రొక్కులిడి భక్తులమందానందము నొంద బ్రార్థించుచున్నాము. రాత్రిపూట జరుగు నిత్యోత్సవము నారాత్రి దిలకిం

చి మరునాటి సాయంత్రము రైలుబండియొక్క కురుమవాడి జంక్షను చెంత విడిచిపెట్టిన పెద్దబండియందు యథాస్థానము లలంకరించి నాశికాక్షేత్రమునకు, ప్రయాణోన్ముఖులు గానలయిను.

నా శి క.

బొంబాయికి 117 మైళ్ల దూరములోనున్న యీ పుణ్యక్షేత్రము బహుపురాతనమైనదియే కాక మనకును గణనీయమైన పరిచేశము. గోదావరి నది పుట్టుచోటు రైలుస్టేషనుకు ఇరువదిమైళ్ల దూరమున నున్నది. ఇచ్చట సత్రములు సమృద్ధిగా నున్నవి. నాశికయు, పంచవటియు, నిచ్చట సన్నిహితముగా ప్రకాశించు గోదావరి తీరప్రక్కల నున్నవి. గోదావరినది నొక దేవాలయమును, నాశికలో పెద్ద శివాలయమును గలవు. మహాశివరాత్రినాడీ శివాలయములో పెద్దయుత్సవము జరుగును. చాలమంది ప్రజలు విచ్చేయుదురు.

గోదావరినది యీపాంతమున ఎలామయప్రదేశమున నిరుకు స్థలములలో ప్రవహించుచున్నది. రామాయణమున బేర్కొనబడిన యరణ్యవాసమందలి కథాప్రసంగముల కిదియే స్థానమని, యచ్చోటి చిన్న చిన్న దేవాలయములు, నృత్యాంతములు, చూచి, వివి తెలుసుకొనవచ్చును. శ్రీరామనవమికిచ్చట పెద్ద యుత్సవము జరుగును

పంచవటి.

శ్రీరామచంద్రుడు భార్యాసమేతుడై తమ్ముడుగు లక్ష్మణుతో నరణ్యవాసమునకేతెంచి యగస్త్యముని సాహాయ్యుడై

పర్ణశాలను నిర్మించుకొని యొక కొండప్రక్క గోదావరీతీరమున కొంతకాలము సుఖముగా కాలయాపనముచేసిన పుణ్యస్థలమియ్యదియే. అగస్త్యుఁడు రాముసుద్దేశించి పర్ణశాలనిచ్చట నిర్మింపవలసినదని రామాయణమునఁ జెప్పినమాటలివి.

శా॥ రామా! అయ్యదె శ్లాఘనీయము, గనుఁగొ రమ్యంబు గోదావరీ
శ్రీమన్నిమ్నగదాపు, పంక్తిసుమనోబృందంబు కొల్లల్, ఖగ
స్తోమంబుల్ మృగముల్ మహాద్భుతముఁ గూర్పన్నిప్పు, లే
కొంగిసేము,
తేమోదంబు ఘటించు సీత, కట కెంతే దూరముంగాదసుమీ॥

కం॥ బహుమూలఫలోదకమై
బహుమృగ సంకీర్ణమగుచుఁ బంచవటియనన్
మహితమగు తలము సౌఖ్యా
వహ మిటకానడలు రెండు పర్తిలు దప్పై॥

(వావిలికొలను సుబ్బరాయకవి
ఆంధ్ర వాల్మీకి రామాయణమునుండి.)

పంచవటీ పర్ణశాలయందు మనోహరాకృతిగల శ్రీరాముఁడు వసించియున్నప్పుడే, రావణుని యనుంగుచెల్లెలగు శూర్పణఖ కామమోహితయై దన్ను బెండ్లియాడుమని బ్రతిమాలుటయు నతని వెన్క లక్ష్మణుఁడా గక్కసి ముక్కుఁజెవులు చెక్కి యనంగసుందరిం జేయుటయు నగదకెజెంగినసంగతియే. దశరథుని మిత్రుఁడగు ముదుసలి గృధ్రరాజు వటభూజమునుండి శ్రీరామునిఁ జూచి తన పూర్వవృత్తాంత మామహాపురుషున కెరింగించి స్నేహము సంపాదించినదీ పంచవటీప్రాంతముననే.

పంచవటియను పేరున నొక చిన్న నగరమిప్పుడున్నది. ఇచ్చట నైదు మఱ్ఱివృక్షములుండుటచే నీపేరు వచ్చినదని, వటవృక్షములు నచ్చటివారు భావింతురు. ఈ వటవృక్షముల చెంత రెండు దేవాలయములు గలవు. అందొకదాని లోపలికి పాతాళసోపానములుగలవు. అందు శ్రీరామ, సీతా, లక్ష్మణవిగ్రహములు దీపముల వెలుగున కనంబడును. పంచవటి చేరువగా ననేక మఠములు, శ్రీరామ కథావృత్తాంతము తెలుపు దేవాలయములు ననేకము గలవు.

త్ర్యంబకము.

నాసిక నుండి త్ర్యంబకమునకు సుమారు ఇరువది మైళ్లుండును. మోటారుబస్సులపై నీయూరు పోవచ్చును. ఇది నాసిక జిల్లాలో నొక గ్రామము. ఇచ్చటికి చేరువగా గోదావరి పుట్టుకస్థలమున్నదని చెప్పుదురు. పాంచిలోలిమెట్లుబారిగల యెత్తయిన కొండమీద నొక కుండము గలదు. అది పవిత్రగంగయని యాత్రికులు స్నానము చేయుదురు. ఈ కొండపైని కోతులు మూకలుగానున్నవి. ఈ కొండయందు గుహలలో తపస్వులు గలరని చెప్పుదురు.

కొండ దిగువ గ్రామములో నొక పెద్ద దేవాలయము గలదు. ఇచ్చట శివాలయమున పార్వతీనాథుని సేవగావించి తిరిగి నాశికకుపోవలెను. ఇచ్చట శివరాత్రినాడు గొప్పయుత్సవము జరుగును.

బొంబాయి.

బొంబాయిమహానగరము హిందూదేశదుర్గమునకుఁ బ్రధాన సింహద్వారము. ప్యారిస్, న్యూయార్కు, లండన్ మొదలగు గొప్ప నగరములవలె నాశ్చర్యముగొల్పు నేడెనిమిది యంతస్తుల మేడలెచ్చోటఁజూచిన నచ్చోట గానవచ్చుచు, విశాలములగు వీధులతో నవీనముగా కట్టబడియున్న మిక్కిలి మనోహరము నత్యాశ్చర్యము గలిగించు నగరరాజము. ఇచ్చట చూడవలసినవి, తెలిసికొనదగిన వియు నెన్నో గలవు. ఈనగరరాజరామణీయకమును నిత్యోత్సా హమును జూచి యనుభవించి యానందింపవలసినదేగాని వర్ణనా మాత్రమున తృప్తి గలిగింపజాలవు. ప్రబంధకవులు వర్ణించు పట్టణ లిట్టిచోటనుమాత్రమే తీసి కట్టని చెప్పవచ్చును.

చరిత్ర.

ఇట్టి మహానగరచరిత్ర మించుక తెలిసికొని చదువరులు మరి యింత ఆశ్చర్యమగ్నులు కావలయునని మాకోరిక. కొన్ని శతాబ్ద ములక్రిందట హిందూదేశ భూభాగముతో కలిసియుండి యగ్ని పర్వత ప్రచలనమువలన నేడుదీవులుగా విడి యున్నప్పటికి సన్నిగము న్న ద్వీపములే బొంబాయి యనసంబడు నేఁటి స్థలప్రదేశము. ఇది మౌర్యవంశస్థాపకుఁడయిన చంద్రగుప్తుని యేలుబడిలో కొంతకాల ముండెను. పదునైదవ శతాబ్దమువఱకు హిందూదేశరాజ్యవంశ స్థులచే నేలఁబడుచుండి తదనంతరము మహమ్మదీయుల పాలనక్రిం ద నీయేడుదీవులు నుండెను. బుడతగీచులని పేరుపడిన పోర్చుగీసు ల పాలనముక్రింద 1532 సం॥న చేరెను. గుజరాతుదేశపు సుల్తా

ను, పోర్చుగీసువారితో సంధిగావించుకొని బొంబాయిద్వీపములు శాశ్వతముగా వదలుకొనెను. అది మొదలు ఆంగ్లేయులును, పోర్చుగీసువారు నీద్వీపములకొఱకు తగవులుపడుచుండిరి.

ఆంగ్లేయరాజగు రెండవ చార్లెస్సను పోర్చుగీసు రాజకుమారి యగు "క్యాథరీన్‌బ్రగంజా" యను నామెను వివాహముచేయు సందర్భమున పెండ్లికట్నముగా పోర్చుగీసురాజు 1661 సం॥ జూన్ 23వ తేదీని ఆంగ్లేయరాజున కిచ్చివేయుటకు లండన్‌లో పత్రము వ్రాసి మఱి నాలుగేండ్లకు బొంబాయిద్వీపములు స్వాధీనముచేసెను. పెండ్లికట్నముగా నీయఁబడిన నగరమునటచే బొంబాయి మొల్లప్పు ను నిత్యకల్యాణము పచ్చలతోరణములతో విరాజిల్లుచుండుటయం దాశ్చర్యమేమున్నది? ఆంగ్లేయులేనాఁడు బొంబాయిలో కాలుపెట్టుదురో ఆనాఁడే పోర్చుగీసురాజ్యము హిందూదేశమున సరియగని పోర్చుగీసురాజప్రతినిధి మొఱపెట్టుకొనెను గాని విను వారు లేరైరి.

1803 వ సంవత్సరమున గొప్ప అగ్నిప్రమాదము సంభవించి 470 యిండ్లను కాల్చి రోగబదిలషులు నష్టముగావించినను పట్టణమందలి మురికిసందులు పోవుటచే పట్టణారోగ్యమభివృద్ధిబొందెను.

సిపాయీల తిరుగుబాటుసంవత్సరమగు 1858 లో యీస్టిండియా కంపెనీ అంతమై ఆంగ్లేయరాజ్యాధికారము హిందూదేశమున ప్రారంభమైన మఱి రెండుసంవత్సరములకే మొదటి దూది యంత్రమును, ట్రాముబండ్లను మొదలుపెట్టబడెను. అప్పటినుండి త్వరితముగా బొంబాయి ప్రాముఖ్యతగాంచెను. సుమారు మూఁడువందల యేండ్లక్రిందట బొంబాయి ఒక చిన్నగ్రామము.

ఆంగ్లేయులచేతబడిన వెనుక అద్భుత పరివర్తనమునుగాంచిన హిందూదేశనగరములలో నిది ముఖ్యమైనది.

మంబాదేవిగుడి.

మంబాదేవి, మహాఅంబ, అని పిలువబడు భవాని, "బొంబా" యినగరమున కధిష్ఠానదేవత. మంబాయిదేవి అను నామాంతర ముగల యీమెపేరనే "బొంబాయి" అని తరువాత పిలువబడ చువచ్చెను. ఈదేవిగుడి, ప్రస్తుతము "విక్టోరియా టెర్మినస్ రైల్వేస్టేషన్" ఉన్నస్థలములో నుండెను. ఆమెగుడి పదునెనిమిద శతాబ్దములో కట్టబడి, 1769 సం॥న ఆంగ్లేయులచే కట్టబడిగా వింపబడినను, స్థలమహాత్మ్యమువలన నేటికిని వేనవేలు ప్రయా ణికులరూపమున నన్నిజాతులవారును ప్రతిదినమూవారట చేరుచుం డుటచే దేవిమహిమ వెల్లడియగుచున్నది.

విక్టోరియాటెర్మినస్.

అందుచే నిచ్చట చూడఁదగిన స్థలములలో మొదటిది విక్టో రియాచక్రవర్తినిపేర ఆమె యేబదిసంవత్సరముల రాజ్యపరిపాలన మున 1887 సం॥న కట్టఁబడి, యిటీవల ననేకకోట్ల రూపాయల వెచ్చముపై నభివృద్ధిగావింపబడిన రైల్వేస్టేషను "విక్టోరియా టెర్మినస్" అనునది. ప్రపంచములో శ్రేష్ఠతరమగు కట్టడము లలో నిదియొకటి యని ఖండాంతరఖ్యాతి వహించినది.

క్రాఫర్డుమార్కెట్.

అప్పటికి చేరువగా, 1869 సం॥న ఇరువదిలక్షలతో కట్టఁబడిన క్రాఫర్డుమార్కెట్ అను బజారు కన్నులపండువగా చూడఁదగినది. పలువిధములగు పండ్లు, కూరలు, పుష్పములు, మొదలగునన్ని వస్తుసామగ్రులుగల పేర్చి తీర్చి దిద్దిన యంగళ్లను జూచువేడుక చిరకాలము జ్ఞప్తియందుండును.

మహాలక్ష్మీ దేవాలయము.

"బ్రీచ్ క్యాండీ" అను స్థలముచెంత మహాలక్ష్మిగుడికలదు. అచ్చట వంతెనకట్టఁబూనుచుండ రెండుసారులు విరిగి పడిపోయెను. అచ్చట పనిచేయు మేస్త్రీ కలలో మహాలక్ష్మి గనుపించి యా కాలువ యడుగుభాగమున తానున్నట్లు దెలుపఁగా నాతఁడు శ్రద్ధాభక్తులతో త్రవ్వి దొరకిన మహాలక్ష్మివిగ్రహము నచ్చటికి చేరువగా ప్రతిష్ఠించి గుడికట్టించెను. ఆగుడియే మనమిప్పుడు చూచునది. ఇట్లే విశాఖపట్టణమున మిగుల సందమగు విష్ణు సంపూర్ణ శిలావిగ్రహము హార్బరుపనులలో సముద్రపుత్రోవ త్రవ్వుచుండఁగా నందుండి బయల్పడ నుత్సవాదులతో మనవారా ప్రతిమ నూరేగించి సత్యనారాయణ స్థానమగు నిసుకకొండపై నెక్కించలేదా? అట్లే అచ్చటకూడ పూర్వశిలావిగ్రహము బయల్పడి యుండును.

జయోబా రామమందిరము.

ఇచ్చట సీతా రామ లక్ష్మణుల స్ఫురద్రూపములు 3½ అంగుల ఎత్తుగలిగి కాంతిగల చూపులతో విలసిల్లుచున్నవి. రావణుని జంపిన విల్లమ్ములు ధరించి, ప్రకాశవంతమును విలువయును గల నవరత్నాభరణములు, మేలి పింతరంగుల పట్టువస్త్రములను, భూషణములుగాగ శ్రీరామచంద్రుడు కిస్సులపలంకృతుఁగా సీతా లక్ష్మణసమేతుఁడై యందు వసించుచున్నాఁడు.

వాలుకేశ్వరస్వామి.

గవర్నమెంటు హౌసునకు చెంత "బంగాంగ" పిలువబడు "బంగాంగ" చెఱువునద్ద వాలుకేశ్వరస్వామి గుడిలో ఇసుకలింగముగు వాలుకేశ్వరుఁడున్నాఁడు. అచ్చట పెద్దతీర్థము సాగుచుండును. 15 వ శతాబ్దమునాఁటి శిథిల దేవాలయముపై 1715 వ సం॥న రామకామత్ అను నతఁడిప్పటిగుడి కట్టించినాఁడు. ఈ కొలనిగుడి లో శ్రీరామచంద్రుఁడిచ్చటకు విచ్చేసినప్పుడు సముద్రతీరమున ప్రతిష్ఠగావించిన యిసుకలింగమే యిప్పటికి నచ్చటగలదని ప్రతీతి. అందుచేతనే వాలుకేశ్వరుడని (ఇసుకదేవుఁడు) పేరుపొందెను.

త్రిమూర్తి.

అదృష్టపాషాణమని పేరుపొందిన శ్రీ గుండియను ఊూత్రకింది గావంగి వచ్చినవారి పాపములు నాశనమగునని యందురు. శ్రీ గుండి చేరునగా బ్రహ్మ విష్ణు మహేశ్వరరూపమగు తిరుమూర్తి యాలయము పెద్దదొకటికలదు. సముద్రపుటొడ్డున రాముని బాణముచే పాతాళగంగ తీయఁబడినస్థలమగు రామకుండమున తీర్థవాసులు మునుకలిడి పాపము గడిగికొందురు.

సరస్వతీదేవి మందిరము. రాజబాయిటవర్.

బొంబాయి యూనివర్సిటీ లైబ్రరీకలిగి సరస్వతీదేవి మందిరము నాస్థకముగఁబేరుని బిలువఁబడుచున్న "రాజబాయిటవర్" 1880 సం॥న సుమారోరు లక్షల రూప్యములతో కట్టఁబడినది. ప్రేమచంద్ రాయచంద్ అను జడ్జి తనతల్లియగు రాజబాయిపేర సొమ్మంతయు దానే వెచ్చించి యీ శాశ్వతచిహ్నమును నెలకొల్పెను.

విక్టోరియా గార్డెన్స్.

"పరేల్‌రోడ్డు" వైపు సొగసైన గుమ్మములుగల విక్టోరియా గార్డెన్సు అని పిలువఁబడు మనోహరారామము విశాలమగు 48 యకరముల స్థలముపై మనుష్య ప్రజ్ఞావిశేషము గనఁబడ, నప్పట

చ్చుట సరోవరములతోను, పెద్ద గుహలతోను, పెంచిన చిత్రనిచిత్ర దుర్లభ తీగలతో గుల్మములతోను, నేత్రపర్వమగు పలురగ ముల రంగులతో ఏట్టుకన్ను మృదునగు రెక్కలతో సందమగా గన్పించు వివిధ పక్షిగణములతోను, అరణ్యాగుహాశయ్యసింహద్వ పసించుచున్నామని తలంపున ఘోరభయంకరధ్వానములు సిద్ధ్యం తతో గావించు, సింహ శరభ శార్దూల, గవయ, ఖడ్గ, జలం శ్వాది వనమృగముల సంకులంబుజూడ ఆశ్చర్య భయముసమ్మ దోప, తుప్పతుప్పన గెంతుచు చంగలింపుచు మనోహరము గా గుంపులు గుంపులుగా వెడలు లేళ్లును, ఒయ్యారముగా పురి విప్పి తనయందమే యానందమనుకొని మందమంద గమనముచే యు శిఖులును, శరీరము జలదరింప జరజర పాకు నాగసర్పములు దర్పమును, కన్నులకానందముగా నొక చెట్టుపై నుండి యింకొక చెట్టునకు దంపతీసహితముగా నెగురు పలురకముల పిట్టల కలకల ములు, ఎన్నాళ్ల నుండియో పెళ్లియాడదన్నుకొని తపస్సులచే గెడ్డము లు పెరిగిన మునులితాపసుల దలపించు, యూడలతోడి వటవృక్షములును, భగునమందు నెవారిలోసహితము పాంథుల దప్పిగీర్చుటయే పరమధర్మమని దలపోయు ధార్మికునిబోలిన, యాకాశము వినవికర్ణలు పేర్చినట్లు గనుపించునట్టి యూకులకూర్పుగల పాంథ వృక్షములును (travellers tree), తెల్లని మెలుగులగాడ్చు, తెల్లని నెమిళ్లు, చంగుచంగున బిడ్డలతో నెగురు మనిమూతి కోతులును, కస్తూరిమృగములు, ఏనుగులు, రూపమున మనుష్యులను బోలు చింపంజీ, గొరిల్లాయనంబడు నడవిక్రోతులును, చిత్రచిత్రమైన కిరు నకొకపలుకజాతులును, బొబ్బలించు జాంబవంతులు, నిప్పుకోళ్లు, ఇట్టివెన్నిగా వర్ణింప ననువుకానన్ని పక్షి, మృగ, సరీసృప,

జలజంతుసంతానము లనంతముగా గన్పించునట్టి తావును, చిన్న నీటిమోడలవలె తేలియాడు హంస, కొంచ, బకాది జలపక్షుల పయోవిహారసౌఖ్యమును గాంచి మందమారుతాస్పందమున పిల్ల గాలులచే శైత్యవాతములు సుగంధసద్వాసనలచే సంభరితములై హృదయానాసాత్వక్చక్షురింద్రియముల సమందానందముల ముసుం గజేయు తావులును, ఇంక నెన్నెన్నో విచిత్రములను జూచుచు పాంథులచ్చట తొందిపడప్పుచు, మహాపట్టణమధ్యమునసున్న సంగ తి మఱచి యడవిమధ్య నున్నట్లుగా దోపించు నీ "విక్టోరి యాగార్డెన్సు" చూచి యానందింపవలసినదేగాని వ్రాయుటకు మానంటినారికేకాదు మహాకవులకును దుస్సాధ్యము. కొన్నిపట్ల నంగినసౌందర్యమును, కొన్నిపట్ల భీకరారణ్యసంశయమును, దోపించు సీనోటలు మానసప్రియానమున కల్పింపబడుటచే న ద్భుతానందజనకములు.

ఎలిఫెంటాగుహాలు.

బొంబాయికి 6 మైళ్లదూరమున సముద్రమధ్యమునఁగల 'ఎలి ఫెంటా' అను ద్వీపము చుట్టుకొలత 5 మైళ్లుండును. అందు రెం డు పొడవగు కొండలును వానిమధ్యలోయయుగలవు. సముద్రపు నురుగలలోనున్న తరగలచే నావృతమై, కరండ తుప్పలచేతను పొడుగగు తాళవృక్షములచేతను నావృతమై చూచుట కందము గానుండును.

ఏడమగులనర ఎత్తును, పదుమూడమగుల పొడవునుగల ఱా తియేనుఁగ విగ్రహమందుండుటచే "ఎలిఫెంటా" (ఏనుగ) అని ఆ

దీనికి పేరుపెట్టబడెను. తలవిజేగిన యీజాతియేమనంగ, నిట్టోరి యా గార్డెన్సుముందు ఎడమచేతివైపు నిలువఁబడియున్నది. సు మారు 400 మెట్లుగల దారి యచ్చటి గొప్ప గుహాభ్యంతరమునను న్న బుద్ధదేవాలయమునకు గొంపోవును. ఈగుడిలోనికి ప్రవేశ నన్న 4 అణాలు చెల్లించి టిక్కెట్టు పొందవలెను.

ప్రపంచమునందంతటను మిక్కిలి ప్రఖ్యాతినిపొందిన హిందువుల యప్రతిమాన శిలాచిత్రనైపుణ్య మిచ్చోటగల గుహాలయంబే జూపట్టును. "ఊనార్ లీనా" యని ప్రఖ్యాతిచెందిన "ఎల్లోరా" గుహాలయందలి చిత్రప్రతిమావిశేషములతో సంపూర్ణంబుగా పోల్పదగిన వీశిలావిగ్రహాములు. దక్షిణసరస్తతముగ సుమారు 250 అడుగులమెత్తుగల స్థలమున నీగుహాలుగల గుడికలదు. మహాశివరాత్రినాడే యేట నీగుహాముఖద్వారమునందొక పెద్ద యుత్సవము జరుగుచుండును.

"టవర్సు ఆఫ్ సైలెన్సు"

"మలబార్ హిల్సు" పైని పారశీదేశస్థుల స్మశాన స్థలముకలదు. మృతిజెందినవారి శరీరములు హిందువులవలె దహనఖననములు చేయక పారశీకులు రాబందులు మొదలగు పక్షుల కాహారముగా విడిచిపెట్టుదురు. ఆస్థలమున పెద్దకట్టడములున్నవి. అచ్చట పక్షులు తిని విడిచివేసిన శల్యములు పోగులుగా నుండును. మృతిజెందినవారి శరీరము లీస్థలమునకు తీసుకొనివచ్చి నప్పుడు పారశీకులు తెల్లనివస్త్రములు ధరించి మౌనముతో బా

రులుకట్టి పచ్చుటచే నచ్చటి కట్టడములకు Towers of Silence అని పేరువచ్చినది. బ్రతికియున్నంతకాలము పరోపకారము చేయ జాలకున్నను, మృతినొందిన వెనుక నిరర్థకమైన శరీరముచేతనైన జీవకోటి కనుమంత యుపకారము చేయుట మంచిదనియు, శిథిలము దుున మానవశరీరమువలన బ్రతికియున్నవారి కేవిధముగు ననారోగ్యకరకారణములచే నిబ్బందులు కలుగరాదనియు దలంచి పారశీకు లిట్టి యాచార మనాదినుండియు సాగించుచున్నారు.

బొంబాయిచేరగానే చేయవలసిన పనులు.

(1) "టవర్సు ఆఫ్ సైలెన్సు" చూడదలంచువారు పారశీ పంచాయతీ సెక్రెటరీ, 209, Hornby Row, Fort, అని వెంటనే అనుమతిపత్రమునకు వ్రాసిపంపవలెను. ఏమియు పుచ్చుకొనరు. ప్రొద్దుట 7½ గం॥ మొదలు 9 గం॥ వఱకును, సాయంత్రము 2½ గం॥ మొదలు 5 గం॥ వఱకును తెఱచియుండును. ఫొటోగ్రాఫు యంత్రములు తీసుకొనిపోరాదు. చుట్టలుపైగా కాల్చరాదు.

(2) మింటులోనగా నాణెములు చేయు ఆఫీసు చూడదలంచు వారు Mint Master, Officer of the Royal Engineers, నకు అనుమతికై వ్రాయవలెను.

(3) ప్రాంగ్ లైట్ హౌస్ చూడదలంచినయెడల, పోర్టు ఆఫీసరు, కొలాబా, అని వ్రాయవలెను.

(4) విక్టోరియా & అల్బర్టు మ్యూజియమ్, బుధవారమునాడు మూయబడును. తక్కినదినములలో 7½ గం॥ మొ॥ 10½ గం॥ వ॥

న్ను, 1½ గం॥ మొ॥ 5 గం॥ వఱకు అక్టోబరు మొదటితేదీనుండి, జాన్యువరి 31 తేదీవఱకును, ఫిబ్రెవరి 1 వ తేదీనుండి సెప్టెంబరు 30 తేదీవఱకు పొద్దుట 7 గం॥ మొదలు 10½ గం॥ వఱకును, 1-30 గం॥ మొదలు 5 గంటలవఱకు సాయంత్రము తెరువఁబడి యుండును.

బొంబాయిలో 3 దినముల ప్రోగ్రాము.

తొలిదినము పొద్దుట.

ఫోర్టువీధి, క్రాఫర్డుమార్కెట్, మ్యునిసిపల్ ఆఫీసులు, విక్టోరియాటెర్మినస్ (రైలుస్టేషను) జనరల్ పోస్టాఫీసు, సెంటుథామస్ కెథీడ్రల్, రాజబాయిటవర్ మొదలయినవి.

తొలిదినము మధ్యాహ్నము.

మహాలక్ష్మిగుడి, హార్నబివెల్లార్డు, జమ్‌షెడ్‌బాగ్‌రామునుండి రము, అపోలోబంధరు.

రెండవదినము పొద్దుట.

మలబార్ కొండలు, టవర్ సైలెన్సు, వాలు కేశ్వరుని దేవాలయము, చెఱువు.

రెండవదినము మధ్యాహ్నము.

విక్టోరియా అండ్ ఆల్బర్టుమ్యూజియం, విక్టోరియాగార్డె న్సు, బైకుల్లా.

మూడవదినము పొద్దుట.

ఎలిఫెంటాదీవులు.

మూడవదినము మధ్యాహ్నము.

కొలాంబా, అఫ్గన్ మెమోరియల్‌చర్చి. ఇంకను చూడవలసిన స్థలములు, నాణెములుచేయుస్థలము, కోట, హార్బరు, అపోలో బందరు, వెల్లింగ్టన్‌హౌస్, మహీం, బండ్రా, విహార్ సరోవరము, ఇంకాకలవు.

విక్టోరియా టెర్మినస్‌కు దగ్గరగా, క్రాఫర్డుమార్కెట్, జనరల్‌పోస్టాఫీసు, మింటు, కోట, టౌన్‌హాలు, కస్టమ్సుఆఫీసు, ప్రిన్సఫ్‌వేల్సు మ్యూజియం, హార్బరు కలవు.

మలబార్ కొండలపైని, పారశీకస్మశానములు (టవర్సుఆఫ్ సైలెన్సు) మహాలక్ష్మిదేవాలయము, రామమందిరము కలవు. పరేల్‌రోడ్డువద్ద మ్యూజియం, విక్టోరియాగార్డెన్సుకలవు.

సూరత్.

బొంబాయినగరమున కుత్తరముగా 160 మైళ్ళ దూరమున, తపతీనదికి దక్షిణతీరమున బ్రిటిష్‌వారి నగరములలో నొకటియగు సూరత్ ఒకమైలువఱకు విలువంపుగా నదీతీరమున వంగియున్న పెద్దపట్టణము. పూర్వము కోటగానున్న భవనమిప్పుడు పట్టణమధ్యమున గవర్నమెంటు ఆఫీసులతో విరాజిల్లుచున్నది. వీధులు వి

కాలముగను శుభ్రముగ నుండునుగాని ఇండ్లు ఇక్కిరిసియున్నవి. సూరత్ పరిసరమునగల చిన్న పల్లెలు మిక్కిలి విశాలముగ తోటలమధ్య సందముగా నున్నవి. నాలుగింపయిన మహమ్మదీయ మందిరములు, రెండు పారశీదహన దేవాలయములు, మూడు హిందూదేవాలయములు, ఇంగ్లీషు, డచ్చి దేశస్థుల ప్రాత ఫ్యాక్టరీలు, 80 అడుగుల యెత్తుగల గంటస్తంభము, మహమ్మదీయ ఆలయగోపురము లీనగరమునకున్నవి.

ఇప్పటి నగరము క్రీ. శ. 16 వ శతాబ్దారంభమున నిర్మింపబడినను, కొద్దికాలములో పోర్చుగీసువారిచే మూడుసారులు కొల్లలబెట్టబడినది. 1546 సం॥న మిగుల బలమయిన కోట నిర్మింపబడినది. అప్పటికే మంచి వ్యవహార, వ్యాపారములుగల సూరత్ నగరము, వేగముగనే గొప్ప వ్యాపారస్థానముగా మారినది. పోర్చుగీసువారి యాటంకము లక్ష్యపెట్టకయే, 1612 సం॥న ఇంగ్లీషువారు స్థిరముగా కాలుపెట్టిరి. వెంటనే డచ్చిదేశస్థులుకూడ చొరబడిరి. వీరు మిక్కిలి గొప్ప వ్యాపారస్థులు. నూలుబట్టలు, నూలుబట్టలు, నీలిమందు, విరివిగా వ్యాపారము చేయుటయందు సూరత్ నగరము ఉత్తర, దక్షిణ హిందూదేశ నగరములతోనేగాక, సిలోను, అరేబియా, పెర్షియా, పశ్చిమ ఐరోపాదేశములతోడను సముద్రవ్యాపారముకూడ చేయుటకు ప్రసిద్ధికెక్కెను. ఇక్కడనుండియే "మెక్కా" నగరమునకు బయలుదేరు మహమ్మదీయ యాత్రికులు నావ యెక్కుచుండిరి.

17 వ శతాబ్దమధ్యమునుండి మహారాష్ట్రు లీనగరమును చాల సారులు దోపిడిచేసి యేబదిసంవత్సరములు బాధలు కలిగించుచుం

డిరి. కాని 17 వ శతాబ్దాంతమున సూరత్ వ్యాపారము క్షీణింప మొదలిడినది. ఈస్టిండియా కంపెనీవారి గవర్నమెంటు బొంబాయి కి మారినది మొదలు బొంబాయివ్యాపారము విజృంభించుటయు, సూరత్ క్షీణించుటయు జరిగినది. అప్పటికి రెండులక్షల జనాభా గలదు.

1800 సం॥ నాటికి సూరత్ పూర్తిగా ఇంగ్లీషువారి పరిపాల నక్రింద చేరినది మొదలు మరల పూర్వోన్నతినిపొంది హిందూదేశ ముసందెల్ల హెచ్చు జనసంఖ్యగల పట్టణమయ్యెను. కాని దురదృ ష్టవశమున 1837 సం॥న గొప్ప అగ్నిప్రమాదముచేతను గొప్ప వ ఱదలయుప్పెనచేతను, సంపూర్ణముగా నాశనమునొందెను. 1858 సం॥ న అమెరికాఖండమందలి యుద్ధపుదినములలో, దూదివర్తక ము విస్తరించుటచే, ఆదేశములవారితో వర్తకముచేసి మరల, సూరత్ నగరము ప్రబలుటకారంభించెను. సుమారు లక్షా యిరు వదివేల జనసంఖ్యగల యీ నగరమున దూది, పట్టు, వస్త్రములు, బెలుగుబంగారుపని, ముఖ్యముగా జరుగు పెద్ద వ్యాపారములు.

బ్రోచ్.

బొంబాయిరాజధానిలో గుజరాతుదేశమున "బరోచ్" లేక "భరూచి," యని పిలువఁబడు "బ్రోచ్" నగరము, బొంబాయికుత్తరముగా రైలుపై 228 మైళ్లదూరమున, నర్మదానది యుత్తరతీరమున, 30, 40 అడుగుల యెత్తుగల నదియొందలి పెద్ద రాతిగోడలచే రక్షింపఁబడుచు చూడ నింపుగానుండును. 18 వందల

సంవత్సరములక్రిందటినుండి పశ్చిమ హిందూదేశ సముద్రవర్తక మునకు ప్రసిద్ధికెక్కిన యీ పట్టణము 1800 క్రీ. శ. వఱకు సర్తక వ్యాపారములయందు ప్రాముఖ్యత గాంచియుండెను. "ప్రపంచ మునందెల్ల మిక్కిలి సున్నితమైన వస్త్రములను తయారుచేయు సాలెవాంగ్రుల నేతగాండ్రు గల పట్టణము"ని పోర్చుగీసువారు పొగడుటచే, ఇంగ్లీషువారు, డచ్చివారు కొలదికాలములో బట్టలు నేయు యంత్రముల నిచ్చట స్థాపించిరి. అయినను "బ్రోచ్" నందు చేతిమగ్గములచేత ముఖ్యవ్యాపారముగనే యున్నది.

1772 సం॥న "బ్రోచ్" బ్రిటిష్‌వారిచే పట్టుబడి, 1783 సం॥న సింధియా మహారాజున కిచ్చివేయబడెను. కాని, మరల 1803సం॥న బ్రిటిష్‌పై స్వము నగరమును ముట్టడించిరి. నాటినుండి వారి పరిపాలనక్రింద జేరియున్నది. ప్రత్తి, ధాన్యము, అపరదినుసులు వడవలపై వ్యాపారము ముఖ్యముగా జరుగుచుండును. ఇచ్చట ముసలిజంతువులు, రోగముతోనున్న జంతువుల సంరక్షణార్థమై హిందువులు కట్టించి యేటేట 8000 రూపాయలు కర్చుపెట్టుచున్న అనాశ్రయ జంతుశరణాలయ మొకటి కలదు. ఔరంగజీబు చనిపోయినవెనుక "బ్రోచ్" మొగలులచేతినుండి మహారాష్ట్రులచేతిలో పడినది. జైనులు, పారశీలతో కలిపి 42 వేలు జనసంఖ్య కలదు. 67 స్తంభములపై నర్మదానదిమీాఁద 4122 అడుగుల వెడల్పుగల రైల్వే బ్రిడ్జి పెద్దది పట్టణముచెంత కలదు. యాత్రికులు నర్మదానదియందు స్నానముచేసి పవిత్రులగుదురుగాక! ఈ పుణ్యనది, వింధ్య సాత్పురాపర్వతములనడుమ పాఱుచు జబ్బల్పూరువద్ద చల్లునరాతి దిబ్బలమీాదనుండి క్రిందికిదుమికి నెమ్మదిగా "బ్రోచ్"

చేరున పశ్చిమసముద్ర సంగమము గావించుచున్నది. ఈ నదీగర్భమున మొసళ్లుకలవు. "మోక్షముసకుఁబోవ మొసలెత్తుకొనిపోయె" ననిపించుకొనక జాగ్రత్తగా నుండుట మంచిది. నర్మదబాణములన బడు చిన్న శివలింగ పానవట్టములవంటి శిలాఖండములీనదీగర్భమున దొరుకునని యందురు. నర్మదలో దొరకు కంకరరాళ్లన్నియు శంకరరూపములేయని భక్తుల తలంపు.

జామ్ నగర్.

ఇదిరొుక సంస్థానమునకు ముఖ్యపట్టణము. స్వదేశ సంస్థానములలో సౌలభ్యము, నాగరికతయు, నెట్లుండునోయని కుతూహలపడు వారందఱు జామ్‌నగర్ చూచి యానందింపఁదగినది. శ్రీకృష్ణభూమియగుటచే నీప్రాంతముల దేవాలయములకు కొదువయుండదు. కథియావార్ దేశమున జామ్‌నగరు మిక్కిలి నాగరకతగన్న నవీన నగరము. మిక్కిలి కీర్తికెక్కిన దేవాలయములెన్నో యీ పట్టణమునఁగలవు. ఇంకను జూడవలసిన ప్రదేశములుఁగూడ గలవు. జామ్‌నగరునుండి ద్వారక 85 మైళ్ల దూరమున్నది. రైలుపై సుమారు ఆరుగంటల ప్రయాణము. బొంబాయినుండి జామ్‌నగరు 515 మైళ్లున్నది.

ద్వారక.

భగవద్గీతలను లోకమునకు ప్రసాదించిన శ్రీకృష్ణభగవానుని స్వకీయనగరమును, విశ్వకర్మ నిర్మితమునగు ద్వారకానగరము కలి

యుగారంభమునుండియు పశ్చిమ సముద్రతీరమున గుజరాతుదేశ మందలి గొప్ప పుణ్యక్షేత్రమై విలసిల్లుచున్నది. శ్రీకృష్ణుని బాల్యక్రీడలచే పవిత్రవంతమైన మధురా గోకుల బృందావనములు యమునాతీరమున నెట్లు ప్రసిద్ధికెక్కియున్నవో అట్లే పశ్చిమజలరాశి తరంగహస్తములచే నుయ్యేలలూపఁబడుచున్నట్లు ప్రకాశించుచున్న ద్వారకానగరముగూడ హిందూమతస్థులందరకు కాశీ రామేశ్వర తుల్యక్షేత్రముగా నెంచఁబడుచున్నది. ద్వారక శ్రీకృష్ణుని నాఁడు కలియుగవైకుంఠమని శ్రీమద్భాగవతపురాణమున ననేకవిధముల వర్ణింపఁబడియున్నది. అష్టమహిషీ సహితుఁడగు శ్రీకృష్ణుఁడు కంసవధానంతరము స్వరాజ్యస్థాపనకై ద్వారకను నిర్మించుకొని సకలైశ్వర్య సంపదలతో రాజ్యమును సంతుష్టపూర్ణుఁడై వరించెను.

ఉత్తరమున బదరీనాథమును, తూర్పున శ్రీ జగన్నాథమును, దక్షిణమున రామేశ్వరమును, పశ్చిమమున ద్వారకయును, హిందూదేశమున నాల్గుప్రక్కలను మిక్కిలి ప్రఖ్యాతివహించిన దివ్యక్షేత్రములు. 1923 సం॥న రైలుదారి ద్వారకకు నిర్మించినది మొదలు దూరమునందున్న యాత్రికులకెంతో సులభసాధ్యమయినది. అంతకుపూర్వము యాత్రికులు మిగుల కష్టముతో ద్వారకావాసుని సేవింప వచ్చుటకై శ్రమతో నేగుచుండిరి. గుజరాతుదేశమున కథియవార్ ఖండమున, బరోడా సంస్థానమున ద్వారకగలదు. సముద్రతీరమున యెత్తైన స్థలమున శ్రీకృష్ణుని గొప్పదేవాలయ మున్నది. ప్రస్తుతము ద్వారకయందు అయిదువేల జనముగలరు.

కొన్ని వేల సంవత్సరములక్రింద, భూదేవి దుర్మార్గులగు రాక్షసు
ల బాధలకు తాళఁజాలక గోరూపమున శ్రీమహావిష్ణువును దర్శించి
కంసుని బారినుండి రక్షింపుమని ప్రార్థించెను. శ్రీ విష్ణువు దయాం
తరంగుఁడై భూదేవియాక్రందనముఁదీర్ప మనుష్యరూపమున శ్రీ
కృష్ణావతారముఁ గైకొని కంసుని వాని యనుచరులను ద్రుంతునని
యభయమిచ్చెను.

కొంతకాలమునకు కంసుని చెల్లెలగు దేవకీదేవి యాదవరాజగు
వసుదేవునకిచ్చి వివాహముగావింపఁబడెను. వివాహపుటూరేగిం
పుమహోత్సవ సమయమున దేవకి యెనిమిదవ సంతానము కంసు
ని వధించునని యాకాశవాణి స్పష్టముగాఁబలుక, కంసుఁడత్యుగ్రుఁ
డై భయవిహ్వలుఁడై చెల్లెలగు దేవకిని చంపనుద్యుక్తుఁడయ్యెను.
వసుదేవుఁడు కంసునూరార్చి దేవకికలుగు ప్రతిసంతానమును కం
సుఁడు వధింప నిష్టపడి సంధియొనర్చుకొనెను. అయినను కంసుఁడ
తిజాగ్రత్తగా దేవకి పురిటిసమయములను కాఁచికొనియుండి శిశు
హత్యలు గావింపుచుండ దైవసంకల్పమున నెట్లో దేవకీదేవి యేడ
వ, యెనిమిదవ సంతానములుమాత్రము వానిచేతి దుర్మరణమును
దప్పించుకొనెను. మధురానగరమున జన్మించిన యీ యిరువురు
గోకులమునకు కొనిరాఁబడి రహస్యముగా గొల్లవాఁడగు నందుని సం
తానముగా పెరుగుచుండిరి. వారే బలరామకృష్ణులు.

కంసుఁడెట్లో తన్నుఁజంపు శత్రువగు శ్రీకృష్ణుఁడు పెరుగుచు
న్నాఁడని తెలిసికొని, అనేకవిధముల నతనిని బరిమార్ప వ్యూహ
ములు పన్నుచుండెను గాని యవియన్నియు క్రమముగా నిష్ఫల
ములయ్యెను. కడకు కంసుఁడొకనాఁడు బలవంతులును, యోధు

లునగు బలరామకృష్ణులను, తనయాస్థానయోధుల సిద్ధులతో మల్లయుద్ధముఁ గావింపవలెనని బలవంతముగా పిలిచెను. ఆమల్లయుద్ధమున నన్నదమ్ములగు రామకృష్ణులు మరణింతురని యూహించెను. కాని, తానొకటిదలఁచిన దైవమొకటిదలఁచెనని యన్నట్లు, మల్లవీరుల నిరువురను బలరామ శ్రీకృష్ణులు సులభముగా జయించిరి. శ్రీకృష్ణుఁడు దేనమయుమని కంసుని సింహాసనమునుండి క్రిందికిలాగి యచ్చటనే జంపివైచి, భూభారమును తొలఁగించెను. కంసుని తమ్ముఁడగు ఉగ్రసేనుని యన్న రాజ్యముననిల్పి, శ్రీకృష్ణుఁడు బలరామసహితముగా క్రొత్తగా నిర్మింపఁబడిన ద్వారకానగరమున సుఖముగానుండ పశ్చిమ సముద్రతీరమునకేగెను. అప్పటి సుందరతరమగు ద్వారక యుద్భవించినది.

భాగవతపురాణమున విశదీకరించిన విధమున శ్రీకృష్ణుని ధైర్యసాహసకార్యములను దలపించు పుణ్యస్థలములును, దేవాలయములు నేఁటికిని గన్పట్టుచున్నవి. ఆదర్శప్రాయమగు, చక్కని, ఇంపగు, హృదయాకర్షణకరమయిన యీద్వారకానగరము దేవతల గృహనిర్మాతయగు విశ్వకర్మ, అంతకుముందుగాని యాతరువాతగాని సృష్టిలో నిర్మింపబడియుండ నంతటి సొగసయినదానిగా నిర్మించెను. శ్రీకృష్ణునియొక్కయు, వానిసామంతులయొక్కయు మేడలన్నియు బంగారుమయము. స్వర్గాధినాధుడగు ఇంద్రుని యారామమగు నందనవనమునుండి దేవవృక్షమగు పారిజాతము మొదలగు పూలచెట్లను శ్రీకృష్ణుఁడు ద్వారకానగరారామమున నాటించెను. కాని, మానవుల దురదృష్టవశమున నప్పటి దైవత నగరమగు ద్వారకసముద్రమున నంతరించెననియు, మరల నచ్చటనేమేటియొక నూతనద్వారక యుద్భవించెననియుఁ జెప్పుదురు.

నిత్యకళ్యాణము పచ్చలతోరణమున్న విధమున, ద్వారకయం
డెల్లప్పుడు పండుగలు పర్వములు జరుగుచుండుటచే "ఉత్సవముల
నగరము"ని చెప్పవచ్చును. సంవత్సరముపొడుగునను సర్వసాధార
ణముగా నుత్సవముల తూర్యధ్వనులతో నిత్యానంద సంధాయక
ముగనున్న యీనగరవాసుల సౌఖ్యసంపద గొనియాడఁదగినది.
ఆకర్షణీయమగు నీనగరదృశ్యమెన్నఁడును మఱువదగినది కాదు. స
ముద్రతీర రామణీయారామ సౌందర్యవిభవముతో చల్లగా సౌఖ్య
తరమగు నీడలతో ద్వారకావాసుఁడని శ్రీకృష్ణుని ప్రఖ్యాతదై
వతముగా నొనర్చిన యీనగర మన్నివిధముల కీర్తింపఁదగినది. అ
యినను, అన్నినగరములవలెనే యీపురాతన నగరము సహితము
లెక్కలేనన్ని మార్పులు పొందియున్నను శ్రీకృష్ణభగవానుని, భ
క్తులగు హిందువులచే నెల్లకాలమును కీర్తింపఁబడి సేవింపఁబడు
చునేయున్నది.

ద్వారకానగరమందును, అచుట్టుపట్లయందును, మితిమీరిన
దేవాలయములున్నవి. వానినన్నిటినిఁ జేర్కొనుట దుర్లభ
ము. ద్వారకానగరమున జగత్ మందిరము దేవాలయమందలి
"శ్రీరంభోడ్రైజీ" యనబడు దైవవిగ్రహము భక్తులకు ముఖ్య
ముగా సేవింపఁదగినదై యున్నది. సప్తగోపురవిలసితమై 150 నూ
టయేబది అడుగుల యెత్తుగల "జగత్ మందిరము", తక్కిన పరిస
రదేవాలయములలో నున్నతముగలదై ప్రాముఖ్యతచే చూపరుల
దృష్టి నాకర్షించును. దేవాలయముపై చెక్కడపుపనియు, దాని
గంభీరమగు వైశాల్య ప్రాగల్భ్యమును, చూచువారల భక్తి యి
నుమడింపజేయును. 104 అడుగులయెత్తుగల గుడ్డజెండా దేవాలయ

శిఖరముపై యెగురుచుండును. ఈదేవాలయమునకు చుట్టునుగల పదునాలుగు చిన్న దేవాలయములపై యధికారముగలదు.

దేవాలయములోని దైవదర్శనముతో సమానపుణ్యప్రదమగు నిచ్చటి గోమతీకుండమున స్నానము హిందూయాత్రికుల కంత ముఖ్యమని పురాణములందు వ్రాయఁబడియున్నది. ముఖ్యముగా జూడవలసిన కొన్ని దేవాలయములిందు పేర్కొనుచున్నాము. వానిచరిత్రము, వృత్తాంతము, పూజాస్నానములుచేయించు పండాలు చెప్పెదురు. (1) నరసింహాజీ, (2) సాక్షిగోపాల్. (3) కేదారనాథ్, (4) హనుమాన్‌జీ, (5) గోమతీజీ, (6) మహాలక్ష్మి, (7) శామల్జా, (8) నరసింహామెహతా, (9) మీరాబాయి, (10) మహాప్రభుజీమందిరము, (11) కృష్ణమందిరము, (12) దామోదరజీ, (13) హాటకేశ్వరి, (14) బలబధదేవాలయము, (15) చక్రనారాయణ, (16) టోక్రాస్వామినుజీ, (17) పాంచ్‌మహాదేవ్, (18) ప్రద్యుమ్నజీ, (19) వాసుదేవజీ, (20) లక్ష్మీనారాయణ, (21) గోపాల్‌జీ, (22) బ్రహ్మాజీ, (23) భద్రకాళీమాత, (24) జయవిజయ, (25) సూర్యనారాయణ, (26) సత్యనారాయణ, (27) రత్నేశ్వరమహాదేవ్, (28) సిద్ధనాథ, (29) భాడకేశ్వర్, (30) రాజేశ్వర్, (31) ధుంద్రేశ్వర్, (32) ధింగేశ్వర్, (33) రామచంద్రాజీ, మొదలగు దేవాలయములు ముఖ్యమయినవని చెప్పవచ్చును. ఇంకను చూచుటకెన్నో దేవాలయములుకలవు. ముఖ్యమయిన కుండములు ఘట్టమ్ములు, స్నానములకిందు పేర్కొనుచున్నాము. గోమతీ, మహా[illegible] కుండములు, పంచకూయి, నారాయణబలి, పాండవ,

భూమి, జ్ఞాన, సన్యాస, ఘట్టములనను తొమ్మిదియు ముఖ్యములు.

స్కాందపురాణభాగమగు శ్రీ ద్వారకామాహాత్మ్యమున నిట్లున్నది. శ్రీ నృసింహావతారమున శాశ్వతమై వల్యము గడించిన భక్తాగ్రేసరుడగు ప్రహ్లాదుని, తపశ్శాలురగు మహామునులందఱు శ్రీ మహావిష్ణు వెచ్చటనివసించియుండునో, తమకు చెప్పవలసినదని ప్రార్థింపగా, భగవంతునికృపచే ప్రహ్లాదుఁడిట్లు చెప్పెను. "పడమటి సముద్రతీరమున కుశవంశస్థులచే పూర్వకాలమున స్థాపింపఁబడిన కుశస్థలీయను నగరముగలదు. దానిచెంత గోమతియనునది ప్రవహించి సముద్రమున గలియుచున్నది. ఆనగరమే ద్వారకయని పిలువఁబడుచున్నది. పదునారు కళలయందు విశారదుఁడై ద్వాదశాదిత్యులచే పరివృతుఁడై సుఖమును, మోక్షమును ప్రసాదింపగల శ్రీ మహావిష్ణు విచ్చట నివసించియుండుటచే ద్వారక గొప్ప ప్రతిష్ఠగలది. ఆనగరము శ్రేష్ఠతరమయినదేగాక బ్రహ్మానందము గలుగఁజేయు సుత్కృష్టస్థలమును, శ్రీకృష్ణుఁడు చతుర్భుజములుకలిగి శంఖచక్ర గదాయుధధారియగు నిట్టిచోట కలియుగమున భక్తులకు సులభముగా మోక్ష మిచ్చునట్టిదియునై యున్నది. శ్రీకృష్ణునిచే పూజింపఁబడిన దుర్వాసమహాముని సంతుష్టహృదయుఁడై యేదయిన నొక్కవరమడుగమని కోరెను. అంతట శ్రీకృష్ణుఁడిట్లు కోరెను. "మహానుభావా నీవు సంతోషించి యనుగ్రహమంటివిగనుక కోరుచున్నాను. నీవెల్లప్పుడు ద్వారకానగరమును విడువక నివసింపవలసినదని ప్రార్థించుచున్నాను." అని దుర్వాసమహర్షి యిట్లనెను. "నేనిచ్చటనే నీకోర్కెపై యుండునగనుక, శ్రీకృష్ణా! నీవును నాప్రార్థనపై యిచ్చటనే సంపూర్ణతే

జస్సుచే బ్రికాశించుచు శాశ్వతముగా నివసింపగోరెదను. గోమ తీ సాగరసంగమమున స్నానముచేసి బలిత్రుండైన పుణ్యపురుషుఁడు నిన్నును నన్నును సర్వపాపపరిహారమునకై పూజించునుగాక!" అప్పుడు శ్రీకృష్ణుడిట్లనియెను, నిన్ను పూజించిన వెనుక నన్ను పూజించు ప్రతివానికిని, దేవతలకుకూడ దుర్లభమైన, మోక్షమి వ్వగలవాఁడను."

ఇట్లు దుర్వాసుడును, శ్రీకృష్ణుడు నొకరికొకరు వరములిచ్చి కొన్ని స్థలముగుటచే నది గోర్కెలన్నియు దీర్చగల "నర్లన" మని పిలువఁబడుచున్నది. నాటినుండి శ్రీకృష్ణుడు ద్వారక నిడిచి యుండఁడు. గోమతీనది చక్రతీర్థమున గలసిన పుణ్యస్థలమును, త్రివిక్రముని యునికిచే పవిత్రమైనచోట, మనుష్యులు భక్తితో స్నానమాడిన మోక్షప్రదమని దృఢముగా నమ్మనలెను. శ్రీకృష్ణుడు ప్రభాసతీర్థమున శరీరము విడచి యవతారము చాలించినప్పుడు ద్వారకయందు దేవాలయమునన్నుస్న తన విగ్రహమున పూర్తిగా తేజస్సును విడిచినెను. అందుచే తపస్వులగు బ్రాహ్మణులారా! కలియుగమున ద్వారకయందుతప్ప శ్రీకృష్ణదేవుని మఱి యొకచోట దర్శింపజాలరు. ఆదేవుని యనుగ్రహముఁ బడయగోరువారందఱు తత్క్షణమే ద్వారకకుప్రయాణముగానలెను. శ్రీకృష్ణపరమాత్ముని దర్శించు ప్రతివారికిని బాల్య యౌవన కౌమార దశలయందు గావించిన పాపములన్నియు సంపూర్ణముగా నశించు ననుటకు సంశయములేదు. సరేకాదా, వేలకొలది పూర్వజన్మములలో మనోవాక్కాయ కర్మలచే గావించిన పాపకర్మములన్నియు పూర్తిగా నాశనమువొందుటయు నిశ్చయమని భక్తులందఱు నమ్మ

తెలిసిన

బెయిట్ శంఖోధార్. (ఓఖాపోర్టు)

ద్వారక కిరువదిమైళ్ల దూరమున ద్వీపముపై నున్న బెయిట్ శంఖోధార్ అను క్షేత్రము ద్వారక కేగువారందరు దర్శింపదగినది. ద్వారకనుండి "ఓఖాపోర్టు" అను రైలుస్టేషనువద్ద దిగి తెరచాపలుగల పెద్దపడవలపై ఉప్పునీరుదాటి ద్వీపముపై నున్న "బెయిట్ శంఖోధార్" అను పుణ్యస్థలము చేరవలెను. అచ్చట చక్కని దేవాలయములు గలవు. దానిచుట్టును సత్యభామ, రాధిక, జాంబవతి, లక్ష్మణయను శ్రీకృష్ణుని దేవేరుల దేవాలయములుగలవు. ఇంకను, కల్యాణరాయిజీ, మాధవరాయిజీ, పురుషోత్తమజీ, దేవకీజీ, సాక్షిగోపాల్, ఆదినారాయణ, శంఖనారాయణ, దండిహానుమాన్ అను దేవాలయములు సేవింపదగినవున్నవి. కచోలియా, ఫూల్, శంఖ, గంగోద్, పాంచ్‌కూయి అను అయిదు తలావులనబడు పెద్దసరస్సులుగలవు.

ద్వారకాస్టేషనువద్దనుండి "ఓఖాపోర్టు" వరకు పోవుటకు రైలుమార్గముగాక మోటారులు, లారీలు, టాంగాలు, స్టేషనువద్ద అద్దెకు దొరకును. ద్వారకలో చాలధర్మశాలలు యాత్రికుల బసలకున్నవి. ఓఖాపోర్టునందు, శంఖోధార్ వద్ద నుండుటకు విశాలమైనట్టి ధర్మశాలలున్నవి. చెంతనుగల బజారులలో కావలసిన సామగ్రియు కొనవచ్చును.

అహమ్మదాబాదు, సబర్మతి.

బొంబాయి రాజధానిలో రెండవ పెద్దనగరమనిపించుకొనిన, గుజరాతుజిల్లా ముఖ్యపట్టణమగు "అహమ్మదాబాదు," 1412

క్రీస్తుశకము పదుమూఁడవ శతాబ్దమున అల్లాయుద్దీన్ చక్రవర్తి ఢిల్లీ పరిపాలించుకాలమున నీనగరము, మాళవదేశసహితముగా మహమ్మదీయుల పాలయ్యెను. 1531 సం॥న బహదూర్ షా వలన నిది గుజరాతుదేశమున కలుపఁబడినను, 1571 సం॥న అక్బరుచక్రవర్తి మరల మాళవమును జయించి, ఢిల్లీ సామ్రాజ్యమున గలుపుకొనెను. 1792 సం॥న హోల్కారువలన ఉజ్జయిని జయింపఁబడినను, 1810 సం॥న సింధియాప్రభువగు దౌలత్ రావు నగరపాలనముక్రింద జేకెను.

నవీననగరమునకు తూర్పుగా కొంతదూరమున భూకంపముచే పాడువడిన ప్రాచీననగర చిహ్నము లింకను గాన్పించును. దేవాలయ గోపురములతో నవీననగరమంతయు శిలాసౌధ పరివృతమై ప్రకాశించును. ముఖ్యమగు బజారు రెండంతస్థుల మేడలచే విశాలముగా విరాజిల్లుచున్నది.

ప్రత్తియు ధాన్యములు పరదేశములకెగుమతియగుటయు, వస్త్రములు దిగుమతియు నీనగరమున విరివిగా జరుగుచుండును. నూలుదారపు బాగుచేయు యంత్రములును, ప్రత్తి విత్తులుతీయు యంత్రములు, నూలు వడకి బట్టలు నేయుయంత్రములు నిచ్చోటగలవు. గ్వాలియరు మహారాజావారి కోట రైలుస్టేషనునకు రెండుమైళ్లలోనున్నది. యాత్రికులకు ధర్మశాలలు చేరువనే గలవు.

ఉజ్జయినీనగరము, అవంతియనియు, భాగ్యసంపదలచే విరివియగు విశాలానగరమనియు (శ్రీ విశాలాం విశాలాం. మే. సం.) కాళిదాసునినాటికే ప్రఖ్యాతివహించెను. ఉజ్జయిని రాజపుత్రిక

యగు వాసవదత్త చరిత్రము చదువరులకింపుగా నుండునని సం గ్రహముగా వ్రాయుచున్నాను. అవంతిరాజ తనయయగు వాస వదత్త, వత్సరాజువలన సంగీత వీణావిద్యల నభ్యసించి, సుగుణ సౌందర్య విద్యావిశేషములవలన నాతనికి ప్రేయసియై, రుక్మిణీ దేవి శ్రీకృష్ణునకు యుద్ధమున వివాహమైన విధమున యుద్ధమున నీమెయు వత్సరాజును నుదయనునివలన వివాహమైన కథ యతి మనోహరముగా "భాస" మహాకవి సంస్కృతమున స్వప్న వా సవదత్తయనియు, నింకొక సంస్కృతకవి "వాసవదత్త" యని యు, ప్రఖ్యాతనాటకములు రచించిరి.

పూర్వప్రఖ్యాతమైన పుణ్య సప్తనగరములలో నొకటియగు ఉజ్జయినిమాచి యానందించి పుణ్యము సంపాదించుకొనఁ దగిన పట్టణమని యాత్రాపరులిందలి పురాతన దేవాలయములను భక్తి మీర దర్శించి తరింతురుగాక!

ఆగ్రా.


1526 సంll న మొగలాయిపీఠులలో ముఖ్యుఁడగు బాబరుచక్ర వర్తి, ఇబ్రహీములోడీయను పఠానురాజును పానిపట్టుయుద్ధమున నోడించెను. అప్పుడు ఢిల్లీ, ఆగ్రా నగరములు రెండును మిక్కిలి ధనముతో "బాబరు" చేతఁబడెను. బాబరు తనకుమారుఁడగు హుమయూనును "ఆగ్రా" ఆక్రమించుకొనునిమిత్త మంపగా పా నిపట్టుయుద్ధమున భర్తను గోల్పోయిన గ్వాలియరురాణీ కానుక గానిచ్చిన రత్నసంతతులలో ముఖ్యమగు నది కాంతిపర్వతమను

నర్థమిచ్చు "కోహినూర్" అను నమూల్యవజ్రము. అయినా పిద్దరత్నము కొన్ని చేతులుదాటి ప్రస్తుతము "లండన్ టవర్" లోనున్నది. ఆగ్రానగరమున 1530 సం॥ డిశంబరు 26 తేదీని బాబరుచక్రవర్తి మరణించెను. ఇతనితరువాత రాజ్యమునకువచ్చిన హుమయూను ఢిల్లీ ముఖ్యపట్టణముగా చేసుకొనెను. ఈతండు రాజ్యభ్రష్టుండై వప్పుడు పెర్షియనుపటాలములు సహాయముచేయ మరల రాజ్యము నిల్పుకొనెను. ఢిల్లీలో "పురాణకిట" వద్ద షర్షా యొజ్జని మాస్కు చెంతనున్న పాముండల్ అని పిలువబడు పరిన మందిర సోపానములనుండి జారిపడుటచే మెడలువిరిగి "హుమా యూను" చనిపోయెను.


తండ్రియైన హుమయూన్ రాజ్యభ్రష్టుండై యొహారులగాని బట్టి పెర్షియాదేశమేగుచుండ, మొగలాయిచక్రవర్తులలో పేరు పొందిన అక్బరుచక్రవర్తి 1542 సం॥ అక్టోబరు 15 వ తేదీని సింధు యెడారిమధ్యమున పెర్షియనుదేశీయురాలగు హమీదాబాను బేగమునకు జన్మించి, పదునాల్గవయేటనే బాల్యమున పట్టాభిషిక్తుడయ్యెను. 1558 సం॥న ఆగ్రానుముఖ్యపట్టణముగా మార్చి యమునానదియొడ్డున నొక గొప్పకోట కట్టించెను.

ఆగ్రాకోట మిక్కిలి యందమైనది. మిగుల ప్రశస్తమయిన కట్టడమని వేరుగా చెప్పనక్కరలేదు. మిగుల ప్రతిభాశాలియు బుద్ధిశాలియునగు అక్బరుచక్రవర్తి 1605 సం॥న మృతినంద యాతని కుమారుడు జహాంగీరు రాజ్యమునకువచ్చెను. ఈతని భార్యయే [illegible] నర్థమిచ్చు పేరుగల నూర్జహాన్ అను [illegible] ఈమె తెలివిగలమార్గములవలననే జహాంగీరు రా

దివానీ ఆమ్, ఢిల్లీ.



RAMA PRESS V ZAG.



RAMA PRESS . TAC.

జ్యము కొంతవఱకు బాగుగానుండెను. ఈతనికుమారుడగు "షా
జహాను" ఆగ్రాకోటలో పుట్టి పెరిగి యచ్చటనే మరణించెను.
ఈతని యైశ్వర్యమంతయు మార్బిల్‌తో కట్టబడిన జామామసీద్,
తాజ్‌మహాల్ మొదలయిన గొప్ప కట్టడములయందు వినియో
గించెను. తండ్రిని చెఱసాలకంపి రాజ్యమునకు వచ్చిన యీతని
కుమారుడగు "ఔరంగజేబు" తో మొగల్‌రాజ్యమంతరించెను.

తాజ్ మహాల్.

షాజహాన్ చక్రవర్తి ప్రియభార్యయగు ముమ్‌తాజ్‌మహాల్
చనిపోవ దుఃఖావేశమునమునకై శాశ్వతచిహ్నముగా నామెహా
నాంగిపేర ఆగ్రానగరమునకు పేరుప్రతిష్ఠలుతెచ్చిన తాజ్ అని
పిలుపబడు తాజ్‌మహాల్ విశేషధనము వెచ్చించి లోకమునందే
కాంతయు కాంతునిచే చేయించఁజాలని యుత్కృష్ట విశేష ప్రేమ
చిహ్నమును మూర్తీభవింపజేసెను. ఇరువదియేండ్లు నారతము
నిరువదివేల జనములచే కట్టఁబడిన ప్రపంచమునందంతట ప్రఖ్యా
తిగన్న తాజ్‌మహాల్ సౌందర్యము మిక్కిలి గణనీయము. వె
న్నెలరాత్రివేళ నామనోహరస్ఫటికామయ దివ్యమందిర సాన్నిధ్య
ము ననోఘయు సమ్మృతహృదయుయు సౌందర్యనిధియునగు లేజవ
రాలి యంగపరిష్వంగ సౌఖ్యమున మైమఱచి లోకమును తృణప్రా
యముగా గణించి యప్పటి యమృతసమయమే సర్వమునను
భ్రాంతిని దోపించురీతి జూపట్టును. పగలు సూర్యకాంతియం దిం
కొక సౌందర్యము వెల్లిగొల్ప ప్రకాశమానమై నిష్కల్మషయౌవ
ప్రణయసంగతి శాశ్వతముగా నిక్కే బ్రకాశించుచునురీతి భాసిల్లు

చుండుట కన్నులకఱవుదీరజూచి ముగ్ధమానసులమై నిశ్చేష్టులమై యుండవలసినదేగాని మఱియొకగతి మానసవీథిని పొడచూపదు. ముమ్‌తాజ్ వంటి లోకోత్తర సౌందర్యనిధికి తాజ్‌వంటి దివ్యసౌధము జ్ఞాపకచిహ్నముగా నెలకొల్పఁబడుటచే నవ్యాజానురాగ సౌమ సంపద లింపుగా నిట్లు ప్రవహింప ననంతకాలవాహినిని తేఁపు గలదాయని దోఁచించును. ఖండాంతర దేశాంతర మహాప్రజల నాకర్షింపగల యిట్టి కట్టడము హిందూదేశమునకు నెన్నియో వాసియు గల్గించినది. నిస్సారమగు వాక్కులచే వర్ణించుటకన్న తాజ్ మహల్ చూచి యానందాంబుధి నీదులాడుడని చెప్పుటయే శ్రేయస్సు.

ఆగ్రాకోట.

అక్బరుచక్రవర్తిచే కట్టబడి యతని మనుమఁడగు షాజహానుచే నభివృద్ధిగావింపఁబడిన ఆగ్రాకోట గోడలరువదియైదడుగుల యెత్తు గల్గి దుర్గమమై సౌందర్యనిధియై, లోపల నెన్నో మేలిరకపు కట్టడములు గలిగి యప్రతిమానమై నేఁటికిని మిక్కిలి యాశ్చర్యముగొల్పు సౌందర్యముతో నున్నవి. ఇచ్చట చూడవలసినవి, దివాని ఖాస్, మోతీమాస్కు, ముసమ్మన్ బర్జి, జహాంగీర్ మహాల్, ఆగరీబాగ్, మొదలయినవి గలవు.

ఫతేపూర్ సీక్రి.

ఆగ్రానగరమున కిరువదిమూఁడు మైళ్ల దూరములో కొంచెము కాలమున్నత గౌరవముగాంచి ప్రస్తుతము శిథిలావస్థయందున్న

"ఫతేపూర్ సిక్రి" అను స్థలమున, అక్బరుచక్రవర్తి కుమారుండగు జహాంగీర్, షేక్ అను ఫకీరు వరప్రసాదమువలన నచ్చోట జన్మించుటచే 1569 సం॥న నా చిన్నపల్లెయందద్భుతమగు పెద్ద నగరమును నిర్మింప సంకల్పించి యచిరకాలములో సంకల్పసిద్ధుం డయ్యెను. అక్బరు మరణించినతరువాత ఉత్పన్నమైన యేబది సంవత్సరములకే నీటిసహాయము లేనందున నగరమంతయు విడిచిపెట్టం బడి శిథిలమయ్యెను.

రైలుపైగాని మోటారుపైగాని యిచ్చోటికి సులభముగా పోవచ్చును. నిజముద్వారమగు "బులాండదర్వాజా" 176 అడుగుల యెత్తుగలది. 1601 సం॥న దక్షిణమునగల ఖాండేష్‌ను అక్బరు జయించినప్పుడిది నిర్మించెను. తెల్లని మార్బిల్‌సుమధ్య యెఱ్ఱని రాతితోను ఎఱ్ఱని మట్టి బాగుగా నిర్మింపఁబడిన యీ పెద్దకట్టడములు చక్రవర్తి నివసించు తావులిట్లు పాడుపడినట్లుండుటచే చూపరులమనస్సొకవిధముగా మారుట సహజమే.

"జుమ్మామసీదు" ఫతేపూరుసిక్రిలో చూడఁదగిన పెద్దభవనము. ఇందు మిక్కిలి యందముగా కట్టఁబడిన భాగములు చూచి యాశ్చర్యపడఁదగినవి. తెలుపలె మార్బిల్ రాతితో చెక్కఁబడిన జాలుపనులు పట్టుదారములతో కట్టఁబడినవేమో యనునంత సున్నితములుగా గన్పించును. "షేక్ సలీముచిస్టి" యను ఫకీరు భూస్థాపనగావింపబడిన స్థలమున దలచుకొన్న కోర్కెలు సఫలము లగుననియు స్త్రీలు సఫలమనోరథులు మరల నచ్చటికరుదెంచి పూజారిద్వారా కానుకలు చెల్లింతురనియు చెప్పుదురు.

“ దివానీఖాస్ ” అను అక్బరుచక్రవర్తి యొక్క పురాంగణమున చిత్రముగా కట్టఁబడిన యష్టముఖ స్తంభమొకటి కలదు. అచ్చట మధ్యస్థలమున నక్బరుచక్రవర్తి యాసీనుఁడై యన్నిమతముల యాచార్యుల వాదములను వినుచు నానందించుచుండెడివాఁడని ప్రతీతి. అన్నిమతములవారిని సమానగౌరవముతో జూచు నీతిచే ప్రఖ్యాతమతసంరక్షకుఁడగు గొప్పచక్రవర్తి. అట్టి మహమ్మదీయకులమున నిట్టి మహానుభావుఁడుద్భవించుట కడు చిత్రము.

పచ్చీసుహాలు రెండురంగులగళ్లతో సమర్చఁబడి బానిసస్త్రీలే చతురంగబలమునకు బదులుగా నుపయోగింపఁబడి అక్బరుచే చదరంగమాడఁబడుచుండెడి హాలు దివానీఖాసునకు దక్షిణముగా నున్నది.

ఫతేపూరుసీక్రీ యందు అక్బరుప్రియాంగనలకు కట్టించిన యంతఃపురనగరులు మిక్కిలి చక్కగా నుండెను.

“ మిరియమ్ ” అంతఃపురము, జోధభాయి యంతఃపురము, మిక్కిలి యుత్సాహజనకములుగా నుండెను. అందు మొదటిది బంగారుగృహమని యందున్న ప్రకాశమానమగు చిత్రపటములచే పేరుగాంచెను. షాజహాన్ చక్రవర్తికి తల్లియగు జహాంగీరునకు భార్యయునైన జోధభాయి మందిరమునందు హిందూప్రతిమల చెక్కడపుపనులు మిక్కిలి యందముగా చిత్రింపబడినవి. అవి అక్బరు ప్రేరణముచే గావింపఁబడినవి.

“ పాంచ్‌మహాల్ ” అను కట్టడమైదంతస్థులమేడ. అందలి గోడలయందును, స్తంభములయందును మంచి చెక్కడపు పని

వానితనము గన్పించును. ఇచ్చట విహారపాత్రింగణములయం దం తఃపురకాంతలు మలయ సమీరణముల ననుభవించుచుండిరని యూహింపదగును.

ఆగ్రాయందు మంచి తివాచులును, రోమసంబంధములగు సాలు సలును చౌకగా దొరకును. బంగారు, వెండి, జల్తారు లేసుపనులు ను, తెల్లరాతి చెక్కడపుపనులు నిచ్చోట చేయఁబడును.

మ థు ర.

చిన్ని శ్రీకృష్ణుని బాల్యక్రీడలచే పవిత్రమైన యీమథురానగ రము యమునానదీ పుణ్యసలిలములఁ బ్రతిబింబించుచు హృదయం గమములుగానుండును. ఈపట్టణ మాగ్రానగరమున కనతిదూరము లోనున్నది. కృష్ణలీలలు భాగవతపురాణమున బమ్మెరపోతకవి భ క్తిసిచే తనివిదీర వర్ణింపఁబడి పారవశ్యకరములు భక్తిరసము విరజ ల్లు పట్టులకనువైన దీపట్టణరాజమే. పిల్లనగ్రోవిచే సమ్మతమయి సంగీత తరంగముల గోగణములను, గోపికాసుందరీగణములను, బాలగోపాలురను మయిమరపించి, భూలోకమున స్వర్గసౌఖ్య మొ క్కొక్కసారి జూపించిన దీపట్టణపాత్రింత శాద్వలతల సైకతస్థల ములందే. యమునాతరంగిణీ సైకతస్థలముల శారదరాత్రులందు పేణుగానలోలా లీలామానుష విగ్రహమాత్రుఁడగు పరమాత్మ సందర్శన మిచ్చటనె గోప గోపికాబాలురు పూర్వపుణ్యఫలమునఁ గన్నులార గాంచి ముక్తిపదులయిరి. కాశీ హరిద్వారాది పుణ్య నగరములతో తుల్యమగు నీనగరమాహాత్మ్య మెంతయు సంతోష వహము.

ఈమథురానగరము కడు ప్రాచీనపనగరమని మరల వ్రాయుట పునరుక్తి. టోలమీ, ప్లీని, ఫాహియాన్ మొదలగు పూర్వపర దేశ యాత్రికులీనగరమునుజూచి పొగడియున్నారు. పదునైదు వందల సంవత్సరములక్రిందట నిచ్చోట బౌద్ధమతము ప్రబలముగా నుండెనని "ఫాహియాను" అను గొప్ప చీనాదేశయాత్రికుఁడు వ్రాసియుండెను.

యమునానదిపై పడవపై విహారముచేయుచు పట్టణ సౌందర్య ముచూడ తృప్తిగా నుండును. సాయంసమయమున బంగారురంగుగ తో ప్రతిఫలించుచు నిచ్చట గదలియాడుచున్న సౌధ దేవాలయ గోపురచ్ఛాయలు, నిటలీదేశమున వెనీసునగరమును దలపించుచు ని, పడవపై విహారమొనర్చు దేశసంచారికి దోషించు నుహా భవనముగా నుండును. ఇచ్చట ఎక్కాలు, టాంగాలు, ఎడ్లబండ్లు విస్తారముగా దొరకును.

మహమ్మద్ ఘజనీ మథురానగరము ముట్టడించినప్పుడు "ఈ ఆశ్చర్యకరమైన నగరమున వేయికన్న హెచ్చుగా పెద్దభవనములు కలవు" అని వ్రాసియున్నాడు. ఈనగరమునఁ జూడవలసిన దే వాలయములు, సేవింపవలసిన దైవతములు పెక్కెగలవు. ముఖ్య ముగా జూడవలసినవి పుణ్యద్వారము, విశ్రామఘాట్ ద్వారకా ధీశ్వరుని దేవాలయము.

బృందావనము.

మథురానగరమున కయిదుమైళ్లదూరములో బృందావనము న్నది. హిందూదేశమున ప్రసిద్ధములగు రెండు మథురలుండుటచే

విశ్రాంత ఘట్టము, మథుర.



RAMA PRESS VIZAG



RAMA PRESS, V ZAG.

మధురా బృందావనములని జంట నామమున నీబృందావనముచెంత మధుర వర్ధిల్లుచున్నది. మధురవలెనే బృందావనమునహిత ము మహమ్మదీయదారుణముల కెరవయ్యెను. క్రీ. శ. 1590 సం॥న అంబరుదేశాధీశుడగు రాజా రామసింగు కట్టించిన గోవింద దేవాలయము మిక్కిలి సుప్రసిద్ధము.

ఈదేవాలయము ఔరంగజేబుచే పాడుచేయఁబడినను ఇంకను పూర్వసౌందర్యము గోల్పోవక దేదీప్యమానముగానున్నది. ఈకట్టడపు సొగసు చూచుట కందముగానుండును. గోపీనాధ, జుగల్‌కిశోర, మదన మోహన, దేవాలయములు కొంతవఱకు శిధిలముగానున్నను, చూడఁదగినవిగానే యుండును. విశాలమగు స్థలమున చక్కని తోఁటలు, చెఱువులు కలిగి దేవాలయము అందముగానుండును. ద్వారగోపురము మిక్కిలి చూడఁదగినది. రాతిస్తంభ మొకటి దేవుని యాలయమునకు కెదురుగా నున్నది. ఈదేవాలయము మిక్కిలి విలువగల కట్టడమని చెప్పుదురు. ఇచ్చట మ్యునిసిపల్ మ్యూజియములో పూర్వపుసంగతులను దెలుపు చిత్రవస్తువులు గలవు. మోటారుబస్సులు, బండ్లు, ఎక్కాలు, మధురా బృందావనములమధ్య దిరుగుచుండును. ఇచ్చట సహబిహారీలాల్ మంది రమని పిలువబడు తెల్లచలువరాతితో నిర్మించిన దేవాలయమున మంచిరంగుల చిత్రములుగలవు. ఈ మార్బిల్ ఫలకములు, స్తంభములు, జలయంత్రములు, చెక్కడములు, తాజ్‌మహాల్‌ను దలపించును. అందలి స్తంభములు ఆగ్రా పనివానితనముకన్న మిన్నయని చెప్పవచ్చును. బృందావనమున చూడదగినవి గురుకులము, ప్రేమ మహావిద్యాలయము.

బృందావనమున గోవిందజీ, షాజీ, గోపీనాథజీ, సేఠు, దేవాలయములున్నవి. రంగమందిరమున శ్రీరంగస్వామికలదు. యమునాతీరఘట్టమున కాళీయమర్దనమును, గోపికా వస్త్రాపహారణమునాటి పొన్న చెట్టును, ప్రస్ఫుటముగా గాన్పించును. రాసక్రీడా విహారమంటపమున కెదురుగా శ్రీకృష్ణస్వామి అలసి తేలగిలంబడిన విగ్రహముకలదు.

గోకులం.

యమునానది కవ్వలియొడ్డున మధురానగరమున కెదురుగాగల గోకుల గ్రామము శ్రీకృష్ణుని బాల్యమందు చిరకాలము గడుపుటచే పవిత్రతరమైన హిందూక్షేత్రమైనది. మధురకేగిన యాత్రికులీగోకుల చూడనిదే యాత్ర పూర్తి కాలేదని దలంతురు.

ఢిల్లీ.

పాండవులచే నిర్మింపబడినదని వేనోళ్ల పొగడంగనిన ఇంద్రప్రస్థమే మహాభారతవీరులకు స్థానమగు నిప్పటి ఢిల్లీనగరమున్న ప్రదేశము. ఇప్పటికేనుపర్యాయములు హిందూదేశమునకు ముఖ్యపట్టణముగా నేర్పరుపబడి యనేక రాజ్యవంశస్థాపకులచే కట్టబడినట్లు నిదర్శనములు గానవచ్చు నీమహానగరము మిక్కిలి ప్రాచీనమయినది. "పురాణకిల" అని పిలువబడు ప్రాకారకోటగల స్థానము హుమయూను, షేర్షా, లకునికిపట్టయిన తావునకిప్పటికిని "ఇంద్రపట్" అని పేరు. పదునొకండవ శతాబ్దమునాటికి రా

జపుత్రులకు బలమైనస్థాన మీనగరమే. ప్రాకారములచే పరివృతమైన యేడవనగరము షహాజానాబాద్ అని మొగలాయీలచే పిలువబడుచుండిన యిప్పటి ఢిల్లీనగరము జనసంకులమై చూడ సొంపగు మేడలతో చరిత్ర వెదజల్లు స్థలములతో నిండియున్నది. షహాజానాబాద్‌నకు దక్షిణముగా నతిదూరములో నిప్పటి చక్రవర్తి ప్రతినిధికి తావగు నెనిమిదవ నూతన నగరము సముద్భూతమయ్యెను. క్రొత్త ఢిల్లీయందలి వింతకట్టడములెన్నో చూడవలసినవున్నవి.

కోట, జుమ్మామసీదు, చాందినీచౌకు, చెంతనున్న పెద్దదుకాణములు, బజారు, క్రొత్తఢిల్లీనగరము, కుతుబ్‌మినారు, మొదలయినవి తప్పక చూడవలసినవి. షహాజానాబాద్ అని పిలువఁబడు ప్రాతఢిల్లీనగరమున చరిత్రముతో సంబంధించిన తావులెన్నో పరిశీలింపవచ్చును. ఫిరోజాబాదు, పురాణకిల, హుమాయూను సమాధియు దానిచెంతనున్నవియు, చూడవచ్చును.

1648 సం॥న కట్టబడిన షహాజహాన్ కోట కను జాగ్రత్తగా చూచి యప్పటి కట్టడపు చిత్రములకు మెచ్చుకోనఁదగును. లాహోర్ గేట్ ద్వారా చట్టాచౌక్‌నకు పోయి అచ్చటి కొంత కాలయాపనము చేయనగును. నౌబత్ఖానా గుమ్మముదాటి చక్రవర్తి యందఱకును దర్శనమిచ్చు "దివానీఆమ్" దర్బారుమంటపమునకు పోవచ్చును. ఆతరువాత, నెమలిసింహాసనమని ప్రఖ్యాతివహించిన నవరత్నఖచిత హేమమయాసనముండెడి "దివానీ ఖాస్" అను ప్రత్యేక దర్శనాంగణము కలదు. ఈహాలునందలి యప్రతిమాన యలంకరణములను జూచితీరవలయును. పూర్వపుటౌన్నత్యదశయందు బంగారు, వెండి చాందినీలతో విరాజిల్లు

దినములలో ప్రపంచమంతటిలోను నద్భుతమగు నలంకార భూయిష్ఠమయిన మండపమని చెప్పదగియుండును. ఇట్టి రామణీయకస్థాన మెన్నో యుత్సాహపూరితమగు నుత్సవాదులకును, దుఃఖపూరితమగు దురంత సంతాప ఘోరవిషయములకు నాటపట్టుయుండెను. ఈసౌందర్యస్థాన ప్రాముఖ్యత మొగలురాజ్యాధిపతులును స్పష్టముగా నెఱుంగుదురనుటకు సాక్ష్య మచ్చటిపలకలలో రెండుచోట్ల పారశీభాషయందిట్లు వ్రాయఁబడుటయే “ భూప్రపంచమునందెచ్చటనైన నందనవనము, నింద్రసభ (Paradise) కలదేని, తప్పక యిచ్చటనే యుండే యిదియే! ”

దివానీఖాస్‌నకు చేరువగా చక్రవర్తి స్నానమంటపమగు “ హమ్మామ్ ”, “మోతీమసీదు, ” “ రంగమహాల్ ” మొదలగు నన్నో చూడవలసిన చిత్రవిచిత్రమహళ్లు కలవు. చాందినీచౌకుబజారు చూచుకొని అచ్చటకు చేరువనగానున్న మిగుల మనోహరమగు మహమ్మదీయ ప్రార్థనామందిరమగు “ జమ్మామసీదు ” చూడనగును. అచ్చట దంతపుపనులు కడు నొగసుగా చేయు దుకాణములు కనబడును. చాందినీచౌకు, లాసగా వెండిబజారు మిక్కిలి విలువగల అమ్మకపుసామానులతో నిండియుండును. ఈబజారుమధ్యముననే నిలువఁబడి “ నాదిర్‌షా ” అను యుద్ధవీరుఁడు పెర్షియాదేశపు యుద్ధభటులచే ఢిల్లీపురవాసులను లక్షజనము నొక్కసారి చంపించి వీధులు రక్తప్రవాహముగావించి శాశ్వతాపకీర్తిని గడించెను. “ ఇంపీరియల్ దర్బార్ మెమోరియల్, ” “ మ్యూటినీ మెమోరియల్ ” మొదలగునవి యీప్రాంతమునుండే చూడనగును.

క్రొత్త ఢిల్లీ త్రోవలో జయపురాధీశుడగు రాజా జయసింగ్ అనువానిచే 1724 సం॥లో కట్టించబడిన నక్షత్రశాలలు నేటికిని ఉపయోగమునందున్నవి కనంబడును. "లెజిస్లేటివ్ చాంబర్" అనంబడు శాసనసభలు కూడుస్థలము జూరవలెనన్న అధికారుల యనుజ్ఞ ముందుగా పొందవలెను. "ఇంపీరియల్ సెక్రెటేరియట్" బిల్డింగులు చూడ సొంపుగా లోకప్రఖ్యాత నగరనిర్మాతలగు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్టు బేకర్, అను వారికీర్తి వెదజల్లుచు నిండుగా కనంబడును. ఇచ్చటికి చేరువగా వాయువిమానములు నిలుచుస్థానము కలదు. ఇచ్చటకొక మైలుదూరములో ప్రఖ్యాతివహించిన "కుతుబ్ మినార్" చాలదూరమువఱకు కనంబడును. ఇది సుమారేడునందల సంవత్సరములక్రిందట కుతుబుద్దీన్ ఐబాక్ అను బానిసవంశరాజ్యస్థాపకునిచే నిర్మింపఁబడినది. ఈగోపురస్తంభమైదంతస్థులు కలిగి రంగులతో విరాజిల్లుచు 238 అడుగుల యెత్తుగానున్నది. దానిపైని కొరానందలి శ్లోకములు చెక్కఁబడియున్నవి. అచ్చటినుండి ఢిల్లీనగరపై శౌల్యమును, కన్నులారఁజూచి యానందింపవచ్చును.

ఇచ్చటికి చేరువగా ప్రాతమశీదుచెంత సుమారు పదునారువందల సంవత్సరములక్రిందట తయారుచేయఁబడిన 24 అడుగులయెత్తు గల ఉక్కుస్తంభమొకటికలదు. అది తొమ్మిదివందల వత్సరముల క్రిందట మథురానగరమునుండి యిచ్చటికి తేబడినది. ఇన్నినందల సంవత్సరములనుండియు కాలమువలన శిథిలముకాక ఎప్పటివలెనే చెక్కుచెదరక నిలిచియుండుట మిక్కిలి యాశ్చర్యకరమగుసంగతి. మహమ్మదీయుల రాజ్యము నాటికట్టడములు మసీదులు, ఎన్నో చూడవలసినవిగలవు.

పురాణకిల.

పురాణకిలఅనగా ప్రాతకోటయను స్థలమున ఆరేడువందలసంవత్సరములక్రిందట హిందూరాజ్యచిహ్నములు విరివిగా కనబడును. అశోకుని జయస్తంభమిప్పటికిని పాలీభాషా శిలాశాసనములతో శాశ్వతకీర్తిచే ప్రకాశించుచున్నది. ఇంద్రపట్టణము, లేదా ఇంద్రప్రస్థము అని భారతకాలమునాడు పిలువంబడుచుండిన పట్టణ శిథిలస్థలము లింకను కనుపించుచున్నవి.

హుమయూను గోరి ఇచ్చటి కొకమైలు దూరమున నున్నది. ఇదియును చూచుట కందముగానుండును. అతని [illegible] 1565 సం॥న నది కట్టించుకొనెను. ఇచ్చటి [illegible]నున్న చీకటిమహాలునందు 1857 సం॥న సిపాయీలు తిరుగుబాటు సమయమున ముసలివాడగు బహదూర్షాయను చక్రవర్తి శాశ్వతముగా బ్రిటిష్వారికి ఢిల్లీరాజ్యము వదలిపెట్టి నిత్యసుఖము[illegible]ను. ఈతడే మొగలాయిచక్రవర్తులలో కడపటివాడు.

అనేకవేల సంవత్సరములనుండి హిందూదేశ చక్రవర్తులకు ముఖ్యస్థానమగు పురాణనగరములలో మిక్కిలి ప్రఖ్యాతిగాంచిన ఢిల్లీనగరము, పుణ్యనదియగు యమునానదీ ప్రాంతమునందున్నది. ఇది చూచి యద్భుతానందముల మునుంగవలసినదేగాని రెండు మూడు దినములలో నచ్చటి చిత్రములన్నిటిని చూచుట దుస్సాధ్యము. ఇంకను చూడవలసినవి యున్నవని [illegible] అందువలననే ఆనగరమును విడిచివచ్చుటచే యాత్రికుల కెప్పటికన్న హెచ్చు గౌరవముదయించును.

హరిద్వారము.

మాయానగరమని పురాణప్రసిద్ధమగు సప్తనగరములలో నొకటియగు హరిద్వారము కైవల్యలక్ష్మికి మందిరమని భక్తులనమ్మిక. శివాలిక్ పర్వతపంక్తుల మధ్యమునుండి ప్రవహించుచున్న "గంగామాయి" యిచ్చట స్నానమాడదగిన పుణ్యనది. పాండవులలో నొకడగు భీమసేను డిచ్చట గంగానదిని తనవెంట దీసికొనిపోవుటకు నిర్ణయింపబడెనట. అప్పు డాతని గుఱ్ఱపుడెక్కల త్రొక్కుడుచే నేర్పడిన గుండమగు "భీమగోడ" యని పిలువబడు పుణ్యగుండ మొకటి స్నానయోగ్యమైనది.

క్షేత్రమునకు కిం చేరువగా నలువది ధర్మశాలలుండుటచే యాత్రికులకు బసకు యిబ్బంది యుండనేరదు. హరిద్వారము కడు ప్రాచీననగరము. హరిద్వారమునగా "విష్ణునిగుమ్మ" మని క్షేత్రమునకు వచ్చినపేరు. ప్రాచీనగాథలయందు, "మయూర," లేక "మాయాపురము" ని. క్రీ. శ. 7వ శతాబ్దమున "హుయన్‌త్సాంగ్" ను యాత్రికుడు యీప్రదేశమును చూచి, వ్రాయుచున్నపుడు "మోయులో" అని వ్రాసెను. అక్బరుచక్రవర్తి నాటినుండి "గంగాద్వారము" ని కూడ వ్యవహరింపబడుచుండెను. ఇట్లుండ నేటివరకు హరిద్వారమూ (విష్ణునిగుమ్మమూ), హరద్వారమూ (శివుని గుమ్మమూ) యని శివకేశవారాధకులు వాగ్వాదములు సలుపుచుందురు.

మ॥ అకలంకౌషధసత్త్వము న్దెలియ మాయాద్వారకాంచీ త్రికా
శి కురుక్షేత్ర గయా ప్రయాగములనే సేవింపకుద్దండ దం
తక వేదండ వరాహ వ్యాహరిపు ఖడ్గవ్యాఘ్రి మిమ్మంగ కొం
డకు రాఁ జెల్లున బుద్ధిజాడ్య జనితోన్మాదుల్గదా శ్రోత్రియుల్.

అని మనుచరిత్రమున హరిద్వారమునకు మాయాపురి ప్రసంగింపఁబడినది.

యాత్రాసమయములందు తైర్థికు లిచ్చటి తీర్థఘట్టములన్నియు మిగుల సంకులముగా పసపుబట్టలతో గనిపించుచుందురు. గంగావతరణ పుణ్యదినమగు వైశాఖమాస ప్రథమదినమున “దిబాంతి” యుత్సవమున కిచ్చటకు లక్షలకొలది జనము ప్రతియేటను వచ్చుచుందురు. “హరికీచరణ” యను స్నానఘట్టమువద్ద గంగాద్వార దేవాలయప్రాంతమున నొకరాతిగోడపైగల విష్ణుని పాదచిహ్నములను జూచి మతి యాత్రికులు స్నానముచేయుచుందురు. అట్టితొందరసమయములలో దొమ్మిగాసుండి తొక్కుడిలో చాలమంది ప్రాణములు గోల్పోవుట సామాన్యముగా జరుగుచుండును.

కాలువపై వంతెన దాటునప్పుడు దృశ్యమానమగు ప్రకృతిసౌందర్యము గాన్పించును. ప్రక్కనున్న పట్టణము, నీటిపై పడవలు, మొదలగునవి చూడనగును.


పదవశతాబ్దమునాటి శిలాశాసనములుగల “మాయాదేవి” తాలిదేవాలయము చూడదగినది. ఇచ్చట ముఖ్యదైవతమగు దేవీవిగ్రహము మూఁడుతలలును, నాలుగుచేతులతో నేలపై కొరిగిన శత్రువును జంపుచున్నట్లు చెక్కఁబడినది. ఇది మాయాదేవి విగ్రహమా లేక దుర్గాదేవివిగ్రహమా యని చాలమంది ప్రజలకుసందు సంశయముఁగలదు. అష్టబాహువులుగల శివునివిగ్రహముచోట గానవచ్చుటచే దుర్గావిగ్రహమేయని నిర్ణయింపనగును. ఈ గుడి యవతలభాగమున నొక లింగమును, శివుని వాహనమగు వృషభరాజమును, చాలవఱకు శిథిలాంగియగు స్త్రీవిగ్రహమును గనవచ్చును. ఈశిథిలాంగియే మాయాదేవికావచ్చును.



RAMA PPESS, VIZAG

గంగాతరంగిణి, హరిద్వారము.

గంగానదిపై స్తంభములులేని వంతెన, లక్ష్మణఝూలా.



నూతనసారానాథదేవాలయమందు పుణ్యవంతమగు బోధివృక్షముక్రింద దీర్ఘసమాధిలో నున్న బుద్ధదేవుని శిలావిగ్రహమొకటి కలదు.

పట్టణసౌందర్యమంతేయు నదీపార్శ్వముననే వదలి నగరపరిశీలన మారంభించినమొదల సంకులమగు సందుగొందులయందు యథేచ్ఛముగా దొరకిన నెల్లనోర్లుకొని తిను అచ్చుపోసిన యాబోతులు (తోటపెద్దులు) గనిపించును. దుకాణములు, దేవాలయములు మొదలయిన వెచ్చటజూచినను గనుపించును.

ఇచ్చట "కుంభమేళము" ను ద్వాదశవర్షోత్సవము జరుగునప్పుడు లక్షలకొలది యాత్రాపరులు వచ్చి గంగాస్నానము గావింతురు. అప్పటిదినములలో గొప్ప సత్తువులసంతయు జరుపుచుందురు. పూర్వము దోపిడిగాండ్రట్టి సమయములలో మందలుగా వచ్చి యాత్రికులను దోచుకొని చిత్రవధచేయుచుండిరట. ఢిల్లీనగరమును కొల్లగొన్నతరువాత హరిద్వారము కుంభమేళ సమయమున "తామర్లేను" అను యుద్ధవీరుడు దోచుకొనుతలంపున విచ్చేసెనట. ప్రస్తుతము బ్రిటిషుగవర్న మెంటువారు హిందువులను సంరక్షించునిమిత్తము పోలీసువారినచ్చోట కాపలాయుంచియున్నారు. ఇచ్చట ననేక ధర్మశాలలున్నందున హిందువులకు బసలయిబ్బంది యుండనేరదు. నలునది సత్రములు చాపళ్లు, అగ్రామములు కలవు.

హరిద్వారమున కొంచెముకాల ముండువారు చూచుట కనేక స్థలములుండుటచే ముఖ్యమగువానినిచ్చోట బేర్కొనుచున్నాము. హరికిపారీ, భీమగోడా, సారానాథునిగుడి, గంగానదికాలువ,

నీటిపనులస్థలము, చండీదేవి, మానసాదేవి, ఋషికేశము, నీలే శ్వరము, మహాదేవి, రాజకీచత్రి.

ఇచ్చటినుండి "డెహ్రాడూన్" నకు రైలులో 48 మైళ్ళ ప్రయాణము. రైల్వేస్టేషనువద్ద అద్దెకు గుఱ్ఱపుబండ్లను, మోటారులును, దొరకును. గుఱ్ఱపుబండిలో పైచోట్లన్నియు చూచుటకు 3, 4 రూపాయల అద్దెలో సరిపెట్టుకొనవచ్చును.

ఋషీకేశ.

గంగానదియొడ్డున నుత్తరభాగమున శిలాప్రదేశమును హరిద్వారమునకు 23 మైళ్ళదూరములో ఋషీకేశ మను పుణ్యనగరమున్నది. ఈనగరము సత్వరముగా నిప్పుడభివృద్ధిగాంచుచున్నది. బదరీనాథ్ పోవువారిచ్చోట నుపవసింప ననువుగానుండును. ఇచ్చటనుండియే కొంచెము దూరములోనున్న "లక్ష్మణజూల" యనబడు క్షేత్రమునకు పోవననువుపడును. ఇచ్చట ప్రఖ్యాతమగు దేవాలయము భరతునిపేర నున్నది. రావణునిజంపిన పాపపరిహారమునకు తపస్సు చేయుటకేతెంచిన లక్ష్మణస్వామిపేరను దేవాలయములు కలవు. అచ్చటచ్చట ధర్మసత్రము లీమార్గముననున్నవి. అందు పంజాబు క్షేత్రమనునది పేర్కొనదగినది. సాధువులీఋషీకేశమున మిక్కుటముగా గలరు. వీరికిని ఫకీర్లకును భోజనము లుచితముగానిచ్చు సత్రములున్నవి.

స్వర్గాశ్రమము, కైలాసాశ్రమము, నను స్థలములు చూడవలసినవి. లక్ష్మణజూలయందును, ఋషీకేశఘాటువద్దను క్షేత్రవా




RAMA PRESS VIZAG.

గంగాతరంగిణీ దృశ్యము, ఉత్తరాజాల




RAMA PRESS VIZAG

దధీచిమహర్షి ఆశ్రమము, మిశ్రిక్.



RAMA PRESS, VIZAG



RAMA PRESS L.243.

సులు సుఖముగా స్నానము చేయవచ్చును. హరిద్వారమునుండి హృషీకేశమునకు సదా రైలుబండ్లు, బస్సులు, మోటారులు పోవుచుండును.

నైమిశారణ్యము.

శా॥ శ్రీరమ్యంబగు నైమిశంబునఁ దపశ్శ్రీరాజితావ్యాజతే
జోరాజుల్ శుకశౌనకాది మునిరాజుల్ సూతుఁ జూచి మ
న్నేరాజేంద్రుఁడు దివ్యచిహ్నధరుఁడై యేలెన్ మహీమండలం
బారాజేంద్రుని దెల్పుమాకని నఖండత్యంత హర్షంబునన్॥

అని ప్రబంధశ్రేష్ఠమగు వసుచరిత్రమునందలి కథారంభ పద్యమునలను నైమిశారణ్య ప్రాముఖ్యత యాంధ్రదేశస్థులకు విశదమే. శ్రీకాశీఖండ ప్రథమాశ్వాసమున నైమిశబదరిక్షేవర్ణన మిట్లు గావింపబడినది.

సీ॥ అది మనోమయంబగు నొక్క చక్రంబుఁ
గన్పించె బ్రహ్మజగద్ధితముగఁ
కల్పించి యాబండికలుఁబోల్చె సత్యలో
కంబుననుండి యాకమలగర్భుఁ
డది బోల్లి గిరివిష్టపాంతరంబులు దాఁటి
క్రమముతో భూమి చక్రమున వ్రాలె
వ్రాలి రంహాస్ఫూర్తి వచ్చి వచ్చి ధరిత్రి
నిమ్నోన్నతుల శీర్ణ నేమియయ్యె


తే॥ నేమి విరిసినకతన నన్నైలనెలవు
నైమిశంబయ్యె నదియు తానైమిశంబు
దన్మహాపుణ్యవనమున ద్వాదశాబ్ద
సత్త్రియాగంబుఁగావించె శౌనకుండు॥

ఆ సత్త్రియాగంబునందు శౌనకాది మహామునులు సూ[illegible]స్వయు సంభవుండైన సూతునర్చించి తన్ముఖంబునం బురాణేతిహాస సంహితలు వినిరి గావున నమ్మహావిద్యాస్థానంబు సూతముని సంవాదాత్మకంబు. ఇచ్చోట సుదర్శన తీర్థస్నానమాచరించి లలితా దేవి మందిరము సందర్శించి, పంచప్రయాగమునకేగి, ఇంకనుగల దేవాలయములు జొచ్చి, గోమతీతీర ఋష్యాశ్రమములు సేవించి, యాత్రాపరులు తనియగోరుచున్నారు.

నైమిశారణ్యమునకు చేరువగా రైలుప్రయాణమును "మి[illegible]శ్రిక్ తీర్థము" గలదు. ఇచ్చట, యాచించిన ఇంద్రునకు వెన్నెముక దానమొసంగిన దధీచిమహర్షి పేర నొక కుండముగలదు. నూఱంచుల కత్తియగు నింద్రుని వజ్రాయుధ మీ దధీచి వెన్నెముకచే చేయఁబడినదఁట. సీతకుండమను నింకొక పుణ్యతీర్థము గలదు. అందును నిందును తీర్థాపరులు స్నానమాడుదురు.

నైమిశారణ్యతీరమున బ్రవహించు గోమతియను స్రవంతి యందు బిల్వపత్రములు మాత్రము మునింగి తక్కిన యాకులన్నియు తేలిపోవునని చెప్పుదురు. నైమిశారణ్యంబున సృష్టివైచిత్ర్య స్వభావరామణీయక పుష్పఫలభరిత వృక్షసంతానములు వీక్షించి, [illegible]గానలసనల్లరున యుగ్మంబులకు పండువగావించి, పూర్వాత [illegible]నగరిరుంబు దలపోసి విసిగి వేసారియున్న యాంగ

విక్టోరియారాణీ ఘాటు, అయోధ్య



[illegible]

శ్రీ రామ దేవాలయ దృశ్యము, అయోధ్య.



RAMA PRESS., ZAG

కములకు విశ్రాంతిమొసంగి ద్విగుణీకృత యుత్సాహముతో శ్రీ
రామపాలనా పవిత్రరాజ్య ముఖ్యపట్టణమగు నయోధ్యానగర ప్ర
యాణోన్ముఖులై యాత్రికులుందురుగాక!

అయోధ్య

శ్రీమన్నారాయణుని లీలామానుష విగ్రహమగు శ్రీరామ
చంద్రుని బాల్యక్రీడల పవిత్రతగాంచి, అరణ్యవాసానంతరము
పరిపాలింపఁబడి రామరాజ్యమని శాశ్వతదిగంతకీర్తికి నెలవైన పు
ణ్యనగరమగు నయోధ్య, ఉత్తమప్రసవంతులలో చేరొక్కటైన
సరయూనది యొడ్డుననున్న మిక్కిలి ప్రాచీననగరము. దక్షిణహిం
దూదేశ భాగము దండకారణ్యమయ్యి క్రూరరాక్షస సంకులము
గానున్న దినములలో నయోధ్యానగరము మిక్కిలి వైభవముతో
విరాజిల్లుచుండెను. రామరాజ్య మీభూమిపై సంతరించి చిరకాల
మగుటచే కాఁబోలు, నేఁడాపట్టణము పాడుభవనములున్నను దిన్న
మైయున్నట్లు కాన్పించును. హిందూమహాజనులచే సర్వత్ర ప్రత్య
క్షదైవమని దలంపఁబడుచున్న ఉత్తమగుణములగని యగు శ్రీరా
మచంద్రుఁడు పరిపాలించిన నగరమను గౌరవముచే నదియొక మ
హాక్షేత్రముగా పరిగణింపఁబడినదేగాని, దక్షిణదేశమందు గానవ
చ్చు గొప్ప దేవాలయములవంటిదేదియు నచ్చటలేదు. భక్తాగ్రే
సరుఁడగు హనుమంతుని గుడియొకటి భక్తులకు సంతోషదాయక
మై కనఁబడును. రామ, లక్ష్మణ, సీతావిగ్రహములు కను చిన్న
వొక దేవాలయమున నేటికిని పూజింపఁబడుచున్నవి. ఇచ్చట
పూజారులకు కొంతసుంకము చెల్లింపవలసియుండును.

ఇంద్రుని మారువేషమునెఱింగియు కామమోహితయై యతని రూపసంపదకువ్విళ్లూరి, తెలియనిదానివలె నటించి కోరికల దీర్చి గావించిన యామోఘ సుందరాంగియగు "అహల్య," తదుపరి తనపతియైన భర్తను మోసగించిన ఘోరపాపమునకు శిలరూపము దాల్చి యనేక యుగములు గడపినవెనుక నేకపత్నీవ్రతుండైన శ్రీరామచంద్రుని పవిత్ర పాదరేణువులచే మరల సంపూర్ణ సౌందర్యరాశియై మానవరూపమున ప్రకాశించుటయేగాక, పరమపవిత్రురాలైన పతివ్రతాశిరోమణియై నిత్యమంగళనామములచే పంచకన్యలలో మొదటిదిగా పఠింపబడుచు సతీతిలకమగుటకు కారణభూతమైన రామునిపాద సంఘట్టనమునకు నిలిగియున్న అయోధ్యానగరము స్త్రీపురుషాదుల మోహపాశబంధములను విడదీయుటకు సమర్థమని తెలుపుచుండెను.

ప్రయాగ (అలహాబాదు)

గంగానదిచెంతనున్న అలహాబాదు నగరము పురాతనమగు ప్రయాగ పుణ్యక్షేత్రములలో పేర్కొనదగినది. కాశీ గంగయని సాధారణముగా మనము వాడు గంగ ప్రయాగవద్దనే సేకరించుకొని గంగ చెంబులలోవేసి మూత యతికించుకొందురు. అంతేకాని కాశీయొద్ద గంగ యెవ్వరును పట్టుకొనిరారు. పురాణములలో గంగామహాత్మ్యమెట్లు పొగడినను, ప్రత్యక్షముగా కనబడు విశేషమొక్కటికలదు. ఎంతోకాలము నిలువచేసినను యిక్కడ గంగ చెడిపోక మిక్కిలి యుపయోగకరమయిన స్థితియందుండుట పుణ్యఫలమేయని చెప్పవచ్చును. పాశ్చాత్యులెందరో గంగాసలిలములు

పరిశీలించి యందలి నిర్మలత్వమును ప్రాశస్త్యమును విశేషముగా పొగడియున్నారు.

ప్రయాగయందు చూడవలసినది కోట. ఇది మిక్కిలి ప్రసిద్ధి కెక్కిన పురాతనకట్టడము. మోతీలాల్ నెహ్రూ మహాశయుడు కాంగ్రెసుసంఘమున కిచ్చివేసిన "ఆనందభవనము" ను పెద్దమేడ చూడదగినది. ఇచ్చట హైకోర్టుకట్టడములు, విశ్వవిద్యాలయ భవనములు, అలహాబాదులో చూడనగును. త్రివేణీసంగమప్రదేశమగు నీపుణ్యతీర్థమున అంతర్వాహినియగు సరస్వతి, ప్రత్యక్షవాహినులగు గంగాయమునలను, కలియుటచే, పుణ్యాంగనలు భర్తృత్త్వడసై నసించి వేణినాసంగుదురు.

ప్రసిద్ధిజెందిన పురాతన పుణ్యనగరముగుటచే నిచ్చట చూడవలసిన వింత నెన్నోగలవు.

కాశి.

రామాయణకాలమునకన్న పురాతనమగు హరిశ్చంద్రుని నాంటికే మహానగరమని ప్రసిద్ధిజెందిన కాశీనగరము ప్రాచీన హిందూ సామ్రాజ్యాధిపతుల యున్నత నాగరకతను పలువిధములం బ్రకటించుచుండును. వారణాసి, వారాణసి, వరణాసి, యను పిలువంబడు కాశి, వరుణ, అసి, యను రెండునదుల మధ్యమున నుండుటచే నట్లు పేరుపొందినది. "బనారస్" అను ఆంగ్లేయ నూతన నామకరణము వారణాసి రూపభేదమేగాని మఱియొండుకాదు. అవిముక్తక్షేత్రము, విశ్వనాథపురము, మహాశ్మశానము, అని కాశికి

నామాంతరములుగలవు. ఇచ్చట జల్తారు బుటేదారు పనులుగల పట్టువస్త్రములు, చిరకాలమునుండి దొరకుచుండుటచే బనారసు బట్టలనఁగా పట్టుబట్టలని తలంపు.

క్షేత్రమాహాత్మ్యము దెలిసికొనవలెనన్న శ్రీకాశీమహాత్మ్యము, శ్రీకాశీఖండము, పురాణములు మొదలయినవి శ్రద్ధగా చూడఁ దగును. కాశికావిశ్వేశుని బొగడని పురాణములుండవు.

యోగనిద్రనుండి మేల్కొనిన మహావిష్ణువు మరల సృష్టింపఁ గుతూహలుఁడై యుండ నతని నాభికమలమునుండి బ్రహ్మ సృజింపఁబడెను. అతఁడు తన సృష్టికర్తనెఱుంగక తానే సర్వాధికారినని దలంచి గర్వించియుండ నసమయమున నతని తలంపెఱిఁగి విష్ణుమూర్తియు, బ్రహ్మయు సృష్ట్యధికారమునకై యుద్ధముసేయఁగడఁగిరి. అట్లు కొంతకాలము పోరు జరిగినపిమ్మట, వారిరువురమధ్యను కోటిసూర్యప్రకాశమానమగు తేజముతో నొక దిగంబర మహాపురుషుఁ డుద్భవించెను. ఆతేజోలింగస్వరూపునిఁ జూచి యతఁడే సృష్టికర్తయనిదలంచి బ్రహ్మవిష్ణువు లిరువురు తమయధికారగర్వమును వీడి శివుని వేఁడుకొనిరి. ఆతేజోలింగమే విశ్వేశ్వరలింగమనియు, అది యుద్భవించినచోటే కాశియనియు, కాశికేఁగి యచ్చట మృతిజెందిన ప్రతిప్రాణియు తప్పక మోక్షము నొందుననియు, పద్మపురాణాంతర్గతమగు కాశీమాహాత్మ్యమునఁ జెప్పఁబడియున్నది. కాశికాపురాధినాథుఁడగు విశ్వేశ్వరుని బంగారు దేవాలయములో నడుగిడి, అన్నపూర్ణాదేవిని సందర్శించిన ప్రతిపుణ్యాత్ముఁడును. తనజన్మనాఁటితో తరించినదని దలపోయునివాఁడుండఁడు.

క॥ కాశీక్షేత్రము పంచ
క్రోశము కైవల్యలక్ష్మికుల గృహమని యా
క్రోశించు శ్రుతులు వినియును
దేశాంతరమరుగ సమ్మతింతురభాగ్యుల్॥

శ్రీ కాశీఖండము. ద్వి॥ అ॥ 113 ప॥

క॥ గంగానది గంగానది
గంగానదియనుచు దేపకడ మేల్కనుచో
గంగఁగొని యాడునెవ్వఁడు
భంగించు నతండు ఘోరపాతక చయముల్॥

శ్రీ కాశీఖండము. సం॥ అ॥ 34 ప.

శ్లో॥ మరణం మంగళం యత్ర విభూతిర్యత్ర భూషణమ్
కౌపీనం వసనం యత్ర కాశీ కేనోపమీయతే॥

అనఁగా నెచ్చట మరణించిన మంగళప్రదమో, ఎచ్చట విభూతి పూసుకొన్నను భూషణముగానుండునో, ఎచ్చట గోచిపెట్టుకొన్నను వస్త్రధారణమువలెనుండునో, అట్టి కాశి కుపమానమెచ్చటనున్నదని యర్థము. ఇది సంస్కృత కాశీఖండములోనిది. కాశీఖండము స్కాందపురాణములో చతుర్థభాగము. కాశిలో నెంతకాలము వసించినను తీర్థవాసులకు తృప్తి కలుగదు. మోక్షప్రదస్థానమగు నిట్టి మోక్షమ పుణ్యనగరీలలామ సౌందర్యము తనివిదీర కన్నులార గాంచవలెనన్న, గంగాపరివాహములో పడవయందు ప్రయాణముగావించి రెండువైపులఁగల యనంతపుణ్యప్రదములగు ఘట్టములను జూచుచు, అందలి యున్నతరామణీయక మహాభవనము

లను, దేవాలయ సౌభాగ్యములను జూచి యానందించనివాఁ
గాని వర్ణింపననువుగాదు.

పుణ్యరాశియగు కాశీలోఁ జేసినపుణ్యము, దానము, జపహోమాదు
లనంతములు, అట్లే యచ్చట నొనరించిన పాపములు ఘోర
రూపమును బొల్చును గనుక యెవ్వరును కాశిలోఁ బాపకార్యము
ములు స్వల్పమయినను చేయఁజనదు. కాశీయందు నివసించు ధ
ర్మావలంబి తనతోఁ బూర్వపగముల నూర్వురఁ జేసి వంశీయులను ద
రింపఁజేయును. కాశి కరిగెనినన్న సంగళప్రాప్తియు, సుఖసంపత్తియు
శుభపరంపరయుఁ జేకూరును. అచ్చట సుదీర్ఘకటయు, విశ్వాసం
ధుఁడును, తీర్థసంతతులును, సకలప్రాణులు మహాశ్వభావ కలుగును
ల నడంచుచు విచ్చలవిడి పుణ్యసంపదల నొసంగుచుండును. అ
చ్చట నొనర్చిన హవనము, దానము, ధర్మము, జపము, తపము,
స్వల్పమయినను దక్షేత్ర ప్రభావమున భూరితరమై యనంతఫల ప్ర
దాయకమై యుప్పొంగుచుండును. తగిన బ్రాహ్మణులకు దానమొ
సంగినను, అశ్వద్ధ, నిచుమంద, సహాకారాది, వృక్షరాజములను
వారణాసీపురమున నాటినను శాశ్వతయశము నరుఁడును లభించు
ను. కాశీయందు సభక్తికముగ నీశ్వరలింగము ప్రతిష్ఠచేసిన నరుఁడు
జుఁడు నిష్కల్మషుఁడై మునిసన్నుతుండగు విశ్వేశ్వరుని శరీరము
న ప్రవేశమొనర్చును. అందువిశ్వేశ్వరార్చనమని భక్తియుక్తము
గ శాకమునైనను బ్రాహ్మణుల కొసంగు స్వధర్మపరులను శాశ్వ
తపదమొసంగి శంకరుఁడు రక్షించును.

కాశీవిశ్వేశ్వరుని దేవాలయము పట్టణమధ్యమున నిఱుకుస్థలము
నున్నది. ఇప్పుడు ఔరంగజేబు కట్టించిన మసీదుగలస్థలములో
విశ్వేశ్వరుని గుడి యుండెను. ఔరంగజేబు హిందూదేవాలయ

ధ్వంసము చేయునప్పుడీ శివునిగుడియు నాశముచేసి ఆసామగ్రులతోనే మసీదు కట్టించెను. అట్టిదుష్కాలమున శివలింగము పవిత్రముగా కుండ చేరువనేగల "జ్ఞానవాపి," లేక "జ్ఞానకూపము" ని పిలువంబడు నూతిలోనుండి, కొంతకాలమైన వెనుక భక్తులకు దర్శనమిచ్చి, మరల లింగప్రతిష్ఠ జరిపించుకొనెను. మసీదు ప్రక్కనే ఇప్పటి దేవాలయమున్నది. పూర్వదేవాలయమున కెదురుగానుండిన నందివిగ్రహ మిప్పటికిని అట్లేయున్నదిగాని క్రొత్త దేవాలయమున కెదురుగా త్రిప్పబడలేదు.

ఇండూరు మహారాణియగు అహల్యాబాయి 18 వ శతాబ్దమున నిప్పటి విశ్వేశ్వరాలయము నెట్టియుసుక ప్రీతితో నిర్మించిన మహాభాగ్యశాలిని. సిక్కు మతస్థుడగు లాహోరుమహారాజా రంజిత సింగు, దేవాలయశిఖరమును బంగారునతె మెఱయు రాగిరేకులపై బంగారుపూత పొదిగింపకప్పి తన స్వంతధనము వెచ్చించెను.

విశ్వేశ్వరుని దేవాలయము సాయంకాలపు హారతిసమయమున "శంభో, మహాదేవ!" మొదలగు విశ్వేశ్వరుని సహస్రనామములచే బేర్కొనుచు, దేవాలయమునందుగల గంటలను వాయించు యాత్రికుల సమూహమును నచ్చట హిందువుండుగాని, మఱియేమతస్థుండుగాని యుండుట తటస్థించినచో, వింతయగు దైవచింతచే నిండారుచుండెడి భక్తి పారవశ్యమున నొక్క క్షణమైనను, పరమేశ్వరుని దలంపక మానండు.


శివుండు భిక్షుకుండై ముల్లోకములు సంచరించుచున్నప్పు డొకనాండెచ్చటికేగినను భోజనముదొరకలేదు. చింతాక్రాంతుండై యుం

డ అప్పుడు లక్ష్మీదేవి శివునికి ప్రత్యక్షమై "సుభార్యంగుగు అన్న పూర్ణాదేవికడకు పోయి యాచింపుము" ని యుపదేశించెను. అట్లు శివుఁడామెకడకేఁగఁగా సర్వపదార్థములతో సంతృప్తిగా భోజనము నిడెను. అతఁడు తక్షణమే సంతుష్టుఁడై నా శివుఁడు కాశీనగరమచ్చోటనే నిర్మించి అన్నపూర్ణాదేవికొక ఆలయము కట్టించెను. ఇది కాశీ సృజింపఁబడుటకు మూలము. ప్రస్తుతమన్న పూర్ణాదేవి ఆలయ మొక సందులోనున్నది.

వేదవ్యాసునిచే రచింపఁబడిన "కాశీరహస్యము" నా గ్రంథము న, సృష్టికి ముందు విష్ణుమూర్తి "కాశీ" ని సృజించెననియున్నది. సప్తమహర్షులు భగవంతునివేడఁగా పుణ్యప్రదమును, మోక్షదా యకమునగు తేజస్సునుగల జేనెడు లింగమును సృజించెను. క్రమ ముగా నాలింగము పంచక్రోశములకుఁగా పద్మమై పెరిగి దేదీ ప్యమానమై ప్రకాశించుచుండెను. ఆస్థలము చుట్టును కాశీ నగరము నకు ప్రపంచము సృజింపఁబడినది. పూర్వపు "పంచక్రోశి రోడ్" అను దారిలోపునున్నదే. అదిగో కాశీపవిత్రము నే యురోడ్డు. కాశీలో ప్రాణములువిడిచిన మోక్షప్రాప్తియును జన్మ ములు పొందనక్కఱలేకుండ మోక్షముఁబొందును, కాని, వ్యాస కాశీయందు మృతినొందినవారు గాడిదయై జన్మించునట.


శివునిపై కోపమువహించిన వేదవ్యాసుఁడు గంగానది యవ్వ లిదొడ్డున కాశీయంతటిపురము నిర్మించెనుగాని, అంతటి పవిత్రి త సంపాదించుటకై అన్నపూర్ణాదేవిని ప్రార్థింపవలసివచ్చెను. అయినను, దేవి వానికోరిక పరిహారము వరమొసంగుట కిష్టములేని దై, అనహ్యాకరమగు చెవిటి ముసలిస్త్రీవలె వ్యాసునకు గనిపించి, [illegible] మృతిజెందిన వారేమగుదురు" ని చాలసారులడిగి వ్యా

దశాశ్వమేధ ఘట్టము, కాశీ.



RANI PRESS VIZAG.

పంచగంగా ఘట్టము, కాశీ.



RAMA PRESS, VIZAG.

సుని ప్రాణము విసిగించెను. విసిగిన వ్యాసమహర్షి కోపముచే చ్చికొని "ఇచ్చట చచ్చినవాఁడు గాడిదయై పుట్టును" ని చెప్ప గా, "అట్లేయగుగాక," యని అన్నపూర్ణాదేవి వరమిచ్చి యంత ర్ధానము జెందెనఁట.

స్కందపురాణమున కాశీనిగూర్చి యింకొకవృత్తాంతముగల దు. అరువదివత్సరములు వర్షములులేక జలప్రళయము రానున్న సమయమున మను సంతతివాఁడగు "రిపుంజయ మహారాజా" ను కాశికి రాజుగానుండి ప్రళయమునుండి మనుష్యులను రక్షించవలసి నదని బ్రహ్మ ప్రార్థించెను. దేవతలందఱు మందరపర్వతమున కేగి నచో స్వీకరించెదనని "రిపుంజయుఁడు" చెప్పెను. అట్లయినచె నుక, "దివోదాసు" అనుపేరున వలఁడు ముఖముగా నెనుబదివేల సంవత్సరములు రాజ్యమేలెను. దేవతలు ప్రాణమువిసిగి కాశికి రాయబారుల నంపుచుండిరి. వెళ్లినవారెల్ల కాశీనివాస మానంద ముగానున్నదని దలఁచి మరి తిరిగిపోలేదు. కడకు గణేశునంపఁగా, నతఁడు "దివోదాసు" ని మాయచేసి స్వర్గమునకు గొనిపోవ, దే వతలు మరల నెప్పటివలె కాశీనివాస మేర్పరచుకొనిరఁట.

దివోదాసని పిలువఁబడు కాశీరాజు పదియశ్వమేధములు చేసి నచోటు దశాశ్వమేధఘట్టమని పిలువఁబడుచున్నది. ఇది పంచతీర్థ ములలో నొకటిగా పరిగణింపఁబడుచున్నది. మృతినొందినవారిశ రీరములు మణికర్ణికాఘట్టమున దహనముచేసి యాబూడిద విశా లమగు గంగాజలములపై ఁ జల్లుదురు. ఇచ్చట దివారాత్రములు ను దినము శవదహనము జరుగుచునేయుండును. మణికర్ణికాఘట్ట ముచెంత మణికర్ణికాకుండమున్నది. అది విష్ణుమూర్తిచే స్వయ

ముగా ప్రవర్తించబడినదట. ఈ ప్రకారము నాటనాను గతించిపోయిన తర్వాత గిరి భక్తునిచేతను పూజింపబడుచుండగా నాలిక్ర ముకుంగల సుగిలయనుచున్నది. ఇక్కడ నానూరాయి నాటినుండి మణికర్ణికాఘట్టము ఉన్నదని. పవిత్రమైన ఇలమున గంగాదేవిసహితము స్నానముచేసినదని ప్రతీతి. మణికర్ణికా ఘట్టముచెంత అంతర్వాహినులగు ధూతపాప, కిరణ, ధూపా నదులు సరస్వతియమునదులు గంగానదిలో కలియుచున్నవని చెప్పుటచే, దీనికీనామము కలిగినది. ఇచ్చటనుండి మణికర్ణిక ఘట్టమున ఔరంగజేబు మసీదు 142 అడుగులయెత్తుగల మినారుల మీదనుండియు కనంబడుచుండును.

శివుని పూజించుసమయమున సహస్రకమలములలో ఒకటి చాలనందున, విష్ణుమూర్తి కలువవలెనన్న తన నేత్రమునొకటి తీసి దానిచే శివుని పూజించెననియు సంతసించి శివుడు ఆ విష్ణువు త్రిశూలమిచ్చెనని. అసలమే త్రిశూలమిచ్చెనని మనియు జెప్పుదురు. శివునికి మూడవనేత్రము కలుగుటకు కారణము నేత్రైశ్వర్యములేదుగాని, విష్ణుమూర్తి కన్నొకటి తీసియుండెను, ఆ నేత్రము కనుపించకుండుట శివునివరప్రసాదమేయని యూహించుచున్నది.

శివుని త్రిశూలముపై నిలిచియున్నదనిన స్థలము, “దశాశ్వమేధ ఘట్టము” నకు కొంచెము పైగా ఉత్తరమున నున్న సరుగా గంగా స్నాన ముముచెంత, ఇది పంచతీర్థములలో నైదవది.

హనుమానఘట్టమొకజూదరిచే నొకరాత్రి వచ్చిన నెలజీతము నకు కట్టంబడినదని చెప్పుదురు. దీనికి చేరువగా వైష్ణవమతాచార్యులగు వల్లభాచార్యుడు 16 వ శతాబ్దమున నివసించుచుండెను.

హనుమాన్ఘాట్టుచెంత నిత్యశౌచనాయ మతపరిచారము చేయుచుండగా గంగానదిలో కాలుజారిపడిపోయెను. వెంటనే యొక తేజస్సు నీటినుండి బయలుదేరి ఆకాశమున కెగసెనఁట.

కాశికి దక్షిణపు సరిహద్దునగల అసి గంగాసంగమప్రదేశమున ముందుగా యాత్రికులు పంచగంగాస్నానమారంభింతురు. శివుని త్రిశూలముపై నిలచియున్నదని కాశికి ప్రఖ్యాతి. వరుణ కాశికి ఉత్తరమునను అసి దక్షిణమునను సరిహద్దులుగానుండుటచే వరుణ అసి మధ్యభాగమగు స్థలమునకు "వారణాసి", అని పేరు గలిగినది.

శుంభ, నిశుంభ, నామములుగల రాక్షసభ్రాతలిద్దఱు వేయిసంవత్సరములు దుర్గాదేవి యాజ్ఞాపత్రము ధిక్కరించిరి. వారితో పోరి అలసియున్న దుర్గాదేవి సూర్యుండెయున్నప్పుడు చేతిలోని అసి (కత్తి) క్రిందపడి భూమిమీద పెద్దకన్నముపడెను. అదియే "అసి" యనుపేర నదియాయెను. వెంటనే దుర్గాదేవి యాజలములను దాని కౌశికేసు ప్రతివానికి మోక్షప్రదము కావలెనని యాశీర్వదించెను. కాశియనుపేరు వారణాసికన్న ముందటిది. "కాశు" లని పిలువఁబడు మూఁడువేల సంవత్సరములక్రిందటి ఆర్యసంతతివారిచేత "కాశి" యని పట్టణనామము వచ్చెనేమోయని యనుమానింపఁ దగియున్నది.

సుమారు నూఱుసంవత్సరములక్రిందట బాజీరావు పేష్వా, భైరవనాథునకు భైరవాలయము కట్టించెను. నెమలికుంచెతో భైరవునియెదుట పూజారిచే వీపుపై తట్టఁబడిన (దండింపఁబడిన) ప్రతివారును యమదండన తప్పించుకొందురని నమ్మకము. పాతాళేశ్వ

నని గుడిలో పూర్వము యాత్రికులగు పరదేశస్థులను బలిగా ఇం
పి యొకనూతిలో పడవేయుచుండిరట. ఆనూతినుండి గంగాజలము
న గంగానదివఱకు కలదని ప్రతీతి.

మానమందిరము దశాశ్వమేధఘట్టమునకంతినున్నది. అక్బరు
సైన్యనాయకులలో నొకండగు రాజామానసింహునిచే 1600. క్రీ.
శ. న నిది నిర్మింపఁబడినదని గుమ్మముపైనున్న శిలాఫలకములోని
లకముసందలి వ్రాతలవలన తెలియుచున్నది. మానసింహుని
మనుమడగు రాజా జయసింగు మానమందిరముపై జ్యోతిషశాస్త్రమునకు
సంబంధించిన పుటలాగ కట్టడములు (పర్వతయంత్రములతో సహా), గ
గనమందలి నక్షత్రగమనములు, సూర్యగ్రహణములు, మొదలగు
జ్యోతిష గణితవిషయములు నిర్ధారింపవీలగుసట్లు చేసెను.
సూర్యనిగమనమునుబట్టి ఇప్పటి సరిగా గడియారములు సవరింత
ము దిద్దుకొన వీలగునట్లు సూర్యుని యొక్క ఛాయ వ్రాలునట్టు నొక స
న్నపు గోడవంటిది అర్ధచంద్రాకారముగా నిర్మింపఁబడియున్నది.
దీనినిబట్టి గంటలు, నిమిషములు, సరిగా దిద్దుకొనవచ్చునని గుమ
స్తభవనముపై చెప్పుచున్నారు. ఇట్టి నక్షత్రశాలలనుగూర్చి మిం
చూపుంత్రనిర్మాణములను గావించి, "సవాయి జయసింగు",
ఉజ్జయిని, మథుర, జయపురము హస్తినాపురములలోగు ండ తన
కీర్తిని శాశ్వతముగా నిలువఁబెట్టుకొనెను. ఢిల్లీయందలి ప్రఖ్యాత
మగు "జంతారమంతారము" ని పిలువఁబడు యంత్రమందిరమును
నక్షత్రశాల యీతఁడు నిర్మించినదే.

11 వ శతాబ్దమున మహమ్మదీయులు కాశిలో ప్రవేశించి కత్తి
చేతఁబూని వారి మతప్రచారము బలవంతముగా గావించుచుండి

రి. మహమ్మద్ ఘజ్నీ అనువాడు కాశిలో వేయి దేవాలయము లు దోచుకొని యపారమైన ధనరాశులు గొనిపోయెను. కొంద ఱు మహమ్మదీయులు దేవాలయ సామగ్రులతో మసీదులచ్చటనే కట్టించిరి. మొగల్ ప్రభువగు అక్బరు హిందువులను, తక్కిన మ తస్థులను సరిగా జూచి గౌరవించెను. ఔరంగజేబు మంల ఘోర ముగా పరిపాలింప మొదలిడెను. కాశీయందలి ముఖ్యమగు దేవా లయములన్నియు పడగొట్టించి ఆయాస్థలములందే మసీదులు కట్టి చెను. అందుచేతనే యీతనితో మహమ్మదీయ రాజ్య మంతరి యినదని చెప్పుదురు.

“రామనగరు” అని పిలువఁబడు కాశీరాజుగారికోట, గంగా నదిప్రక్క గల వంతెనకు నాలుగుమైళ్ల దూరములో నున్నది. రాజు గారి యనుమతిపొంది యందు కొన్ని భాగములను జూడవచ్చును.

అసీ సంగమముచెంత కాశీకి దక్షిణమున, శ్రీజగన్నాధుని దే వాలయమొకటి తోటలోనున్నది. జగన్నాధ సుభద్రా బలభ ద్రుల రాతివిగ్రహములు శ్రీజగన్నాధమున నున్నట్లే యిచ్చటను గలవు. ఈగుడికి తూర్పుగా అసి, గంగానంగమ మొనర్చుచున్నది. ఇచ్చటికి కొంచెముదూరముగా పందులతో “లోలార్కకుండము” ను గొప్ప నూయిగలదు. నూతిలోనికి మెట్లుగలవు.

ఆనందభాగ్ నకు చెంత కోతులు సర్వదా తిరుగుచుండుటచే “కోతులగుడి” యని పిలువఁబడు దుర్గాలయమున నేటికిని ప్ర తిదినమొక గొఱ్ఱెపోతును బలియొసంగుదురు.

“హిందూ యూనివర్సిటీ,” లేదా “బనారస్ యూనివర్సి టీ” అని పిలువఁబడు స్థానిక విశ్వవిద్యాలయ మనేకకోట్ల రూ

ప్రాయములలో స్థాపింపఁబడినది. పండిత మదనమోహన మాలవ్యా గారు హిందూదేశమునఁగల మహారాజులనెల్ల భిక్షాటనము లీవిషయమై స్వీకరించి “హిందూ యూనివర్సిటీ” నెలకొల్పెను. కాశీమహారాజుగారు సుమారెనిమిదివందల యకరముల ప్రదేశమీ సంస్థకు దానముగా నొసంగిరి. ఈప్రదేశము కాశీకి యిదు రుమైళ్ల దూరములోనున్నది. ఇచ్చటగల పెద్దపెద్ద భవనములు, యంత్రశాలలు, వసతి గృహములు, కర్మాగారము లు, పాఠశాలలు, వ్యాయామస్థలములు, పుస్తకాలయము, మున్నగు సుందరముగాను, ఆశ్చర్యకరముగాను, ఉండును. ఇచ్చట [illegible]లురు బ్రతుకు తెరువునకు బనికివచ్చు పనిపాటలు, పదార్థాలెట్ల నేర్చుకొనుచుందురు. ఇచ్చట రంగులతో చిత్రపటములు వ్రాయుట, మట్టితో అనేకరకముల సీసాలును, సింగాణీపాత్రలు చేయుటయుగలదు. సబ్బులు, సిగానెలు, వాసనద్రవ్యములు, దీపములు, సిరాలు, మొదలగు నెన్నో చిల్లరసామానులు తయారుచేసి యమ్ముదురు. కడమ విశ్వవిద్యాలయములలోవలెనే, ఇచ్చటగూడ నీ ఆంగ్లేయ, సంస్కృతాది భాషలలో శాస్త్రములు, ప్రకృతిశాస్త్రములు, విద్యుచ్ఛక్తి, మొదలగువాని నెన్నిఁటినో బోధింతురు. ఎనిమిదివందల యకరముల విశాలస్థలములో నీ విశ్వవిద్యాలయభవనములు గను గంభీరమగు దృశ్యముగానున్నవి. విశ్వవిద్యాలయ బోధకులకు వసతిగృహములు సహితమీ యావరణములో యున్నవి. విద్యార్థులు, విద్యాబోధకులు కలసి, నొక్కచోట యుండి పూర్వకాలపు విశ్వవిద్యాలయములగు “నలాంద,” “తక్షశిల,” మొదలగువానివలె, గురుకులవాస సౌకర్యములు

తో విద్య ప్రబోధము గావింపబడు విద్యాలయములలో నిదియే హిందూదేశమున మొదటిది.

విద్యాదేవతయగు సరస్వతీదేవికి ఇచ్చట నొక దేవాలయము కలదు. అచ్చటికి చేరువగనే గవర్నరు జనరలుగానుండిన హార్డింజి ప్రభువు 1914 సం||లో పునాదిరాయి వేసెను. 1920 సం||లో విద్యాలయములు తెఱువబడినవి.

కాశిలో సంస్కృతవిద్య చిరకాలమునుండి ప్రఖ్యాతివహించినది. కాశీపండితులని గొప్పగా చెప్పుకొందురు. సంస్కృత విద్యాభ్యాసకులకు మహారాజా లుచితభోజనవసతు లేర్పఱచియున్నారు. సత్రములలోదిని, మఠములలో నిద్రించి గురుశుశ్రూషచేసి, విద్యనభ్యసించినవారనేకులు గొప్పపండితులై రని వినుచున్నాము.

"సరస్వతీభవనము" ని పిలువబడుచున్న గొప్ప సంస్కృత గ్రంథాలయమునందుగల అపురూపపు పుస్తకములా గ్రంథాలయమునకు పెద్దపేరు తెచ్చినవి

కాశీయాత్ర:— ప్రతిదినము గంగాస్నానమును, తరువాత విశ్వనాథ దర్శనపూజనములును, నియమాచరణమున నుంచవలెను. ఇది ప్రధానయాత్రయని కాశీఖండమున చెప్పబడియున్నది. ప్రతిదినము మణికర్ణి కాతీర్థమున స్నానమును, బల్వపుష్పఫలజలాదికములతో విశ్వనాథపూజనమును సలుపవలయునని గాశీరహస్యమున చెప్పబడియున్నది. ఇట్లు స్నానముచేయువారు తిరిగి పాంచభౌతికరూపమును బూనక శివరూపమును బొందుదురు. ఈయాత్రకు "ఏకాయతనయాత్ర" యని యందురు. ప్రాతఃకాలమున

పంచగంగా క్షేత్రము, కాశీ.

కన్న మాధ్యాహ్నిక మణికర్ణికాస్నానము ఫలవత్తరమని కాశీఖండమునను, లింగపురాణమునను విశేషముగ నుగ్గడింపఁబడియున్నది. కేవల మణికర్ణికాస్నానమునకు, ఏకతీర్థయాత్రయనియు, పంచగంగా మణికర్ణికాస్నానములకు ద్వితీర్థయాత్రయనియు, దశాశ్వమేధ పంచగంగా మణికర్ణికాస్నానములకుఁ ద్రితీర్థయాత్రయనియు శివరహస్యమందు జెప్పఁబడియున్నది. కాశీయందలి మూఁడు తీర్థము లుత్తమములనియు ముందుదశాశ్వమేధము, తరువాత పంచగంగ, అటుతరువాత మణికర్ణికయని లింగపురాణమునఁ గలదు. ఈతీర్థములు మూఁడిటియందును స్నానమొనరించిన భవబంధము నుండి విముక్తి కలుగునని చెప్పఁబడియున్నది.

మొట్టమొదట సమస్తతీర్థములలోఁ బరమపవిత్రమగు నసి సంగమమందును, బిమ్మట సమస్తతీర్థసేవితమగు దశాశ్వమేధమందును, అటుపిమ్మట ఆదికేశవసన్నిధి నొప్పు పాదోదకతీర్థమునందును (వరుణాసంగమమున,) అనంతరము సమస్త పాపసంహారకమగు పవిత్రతర పంచగంగాతీర్థమందును, యీ నాలుగుతీర్థములకన్న నుత్తమమయి పంచమమగు మణికర్ణికాతీర్థమునందును, గను నొనా క్కాయశుద్ధికొఱకు స్నానమాచవలయును. ఈ పంచతీర్థములందు స్నానమాడు మనుజుఁ డెన్నఁటను దిరిగి పాంచభౌతిక శరీరమును దాల్పఁడు. ఒకప్పుడు దాల్చినను సాక్షాత్పంచముఖ ఘనస్వరూపమును దాల్చును. ఈపంచతీర్థయాత్ర విశేషప్రచురితము. అందుఁ బర్వములయందతివిశేషము. ఈయాత్రయందే కేదారఘట్టమందలి గౌరీకుండమునందును, త్రిలోచనఘట్టమందలి పిలిపిలాతీర్థమందును స్నానమొనరించిన సప్తతీర్థయాత్రయగును.

మణికర్ణికా ఘట్టము, కాశీ.



RAMA PRESS VIZAG.

పంచగంగా ఘట్టము, కాశి.



RAMA PRESS VIZAG

ఏకాయతనయాత్ర కాశీఖండమునను, ద్విరాయతనయాత్ర నం దికేశ్వర పురాణమునందును, త్ర్యాయతనయాత్రయు, చతురాయతనయాత్రయు, పంచాయతనయాత్రయు, లింగపురాణమునం జెప్పంబడియున్నవి. కృత్తివాస ఈశ్వర, మధ్యమేశ్వర, ఓంకారేశ్వర, కపర్దీశ్వర, విశ్వేశ్వరలింగములను దర్శనముచేసిన నుత్తమము గు పంచాయతనయాత్రయని చెప్పంబడియున్నది. ఇందుం గేదారేశ్వర త్రిలోచనేశ్వరులనుగూడ దర్శనమొనరించిన సప్తాయతన యాత్రయనంబడును. పంచతీర్థ పంచాయతనయాత్రలకుం దిధ్యాది కనియము విశేషములు చెప్పియుండనందున నిరంతరమాయాత్ర లాచరణమునందుం బరిచరితములై యొప్పుచున్నవి.

పంచక్రోశయాత్ర సలుపు యాత్రార్థులు పూర్వదినమున గంగాస్నానమును నిత్యయాత్రయు సలిపి ముక్తిమండపమున కరిగి సంకల్పపూర్వకముగా ఉండివినాయకుని బూజింపవలయును. సాయంకాలమున నెడల నాడినమే యంతర్గృహయాత్ర సలుపవలెను. ఆదినమున నేకభుక్తమొనరించి మరుసటిదినమున స్నానాది నిత్యనైమిత్తికముల నొనరించి ముక్తిమండపమునకరిగి సంకల్పముచేసి విశ్వేశ్వరుని సన్నిధికరిగి, "దేవేశా! సీప్రసన్నతకొఱకును, సమస్త పాపప్రశాంతికొఱకును, విధిపూర్వకము పంచక్రోశయాత్ర సలుపబోవుచున్నా" నని విన్నవించి మౌనవ్రతమూని ఉండిరాజును బూజించి, వాని యనుజ్ఞ బొంది, విశ్వేశ్వరునకుం బదక్షిణపూర్వకముగ మూండుసారులు సాంగనమస్కృతులొనర్చి మోద, ప్రమోద, సుముఖ, దుర్ముఖ, గణనాథ, వినాయకులను, దండపాణి కాలభైరవులను బూజించి మణికర్ణిక కరిగి యందుస్నానమొనరిం

చి యాత్రావిధిక్రమమును చెప్పవలయును. మార్గమధ్యమున నల
కొనియున్న సమస్త దేవతలను దర్శించుచుపోయిన గాని యనుటకు
లు యాత్రానంబంధముగా బూజనలు పుణ్యకృత్యము.

కపిలధారాతీర్థము పితరులకు గయాక్షేత్రమువలె మిక్కిలి ప్రీ
యకరమగు స్థానము. అందువలన నిది "శివ గయ" యని ప్రసి
ద్ధి. ఇందు దర్పణము, శ్రాద్ధము, బ్రాహ్మణభోజనము మొదలగు
నవి సలుపవలెను.

ఇంకను, అంతర్గృహయాత్ర, పంచక్రోశయాత్ర, ద్వాదశాదిత్యయా
త్ర, అష్టభైరవయాత్ర, నవగౌరీయాత్ర, నవదుర్గాయాత్ర, పంచా
యతన లేక నిత్యయాత్ర, ఏకాదశమహారుద్రయాత్ర, ద్వాదశాది
త్యయాత్ర, వారయాత్ర, మాసయాత్ర, సంవత్సరయాత్ర, మొద
లగునవెన్నో కాశీఖండమున వర్ణింపబడియున్నవి.

బహుప్రచారముగన్న నిత్యయాత్రకిది సూత్రము.

శ్లో॥ విశ్వేశం, మాధవం, ఢుంఢిం, దండపాణించ, భైరవమ్,।
వందే కాశీం గుహాం గంగాం భవానీమ్ మణికర్ణికామ్॥

విదేశీయులు కాశి కరుదెంచిన వెనుక స్నానము, ముండనము,
ఉపవాసము, శ్రాద్ధము, దానము మొదలగు సమాంతరయాత్రలు
చేయుచుండవలెను. యాత్రకరుదెంచునప్పుడు యానము, ఛత్రము,
పాదరక్ష, మొదలగు సౌకర్యములను శక్త్యనుసరముగా విడువవల
యును. కాశినుండి మృత్తునైనను గొనిపోవఁదగదు, ఇది పాపహే

యాత్రలు ముగించిన వెనుక తీర్థవాసులెట్లును పట్టణము జూచుటకును, అందుకొనవలసిన సామగ్రిలను కొనుటకును కొంత కాలము, ధనము, వెచ్చింపకమానరు. పురాతన కీర్తి వడసియున్న హరిశ్చంద్రి బజారున మహాపతివ్రతయు రాజ్ఞీ మణియునగు చంద్రమతీదేవిని, లోహితాస్యునితోగూడ, విశ్వామిత్రుని ఋణము దీర్ప చక్రవర్తియే స్వయముగా విక్రయించిన స్థలమొక చెట్టుక్రింద జూపుదురు. ఆచోటికేగిన నెట్టిరాతిగుండెవానికిగూడ, అప్పుల పాలై కాలవైపరీత్యమునకు లోనైన యెంతటి మహానుభావుడైన నిట్లే కావలసియుండునుగదాయని మనసు కలుగకపోదు.

వెండితోను, బంగారుతోను జరీపనులు చేసిన వింతరకపు అనేకరంగుల మంచిపట్టుబట్టలు కన్నులు మిరుమిట్లుగొలుప, పట్టుబట్టల దుకాణములందు జూపుదురు. కాశీపట్టు పురాతనమునుండి ప్రసిద్ధికెక్కియున్నది. మహారాజులు, సామంతులు, భాగ్యవంతులు, కాశీపట్టుబట్టలు వాడనివారు మనదేశమున లేరు. కఱ్ఱతో చేసిన మృగములు, పక్షులు, రంగుడబ్బీలు, విశేషముగా నిచ్చట దొరకును. ఇత్తడి, రాగి, పనులిచ్చట విరివిగా జేయుదురు. పట్టుబట్టలవలెనే ఇత్తడి సామగ్రిలునుకూడ ప్రసిద్ధిగా నిచ్చట దొరకును. పూర్వము కాశీగాజులని లక్కగాజులు తెచ్చుటగలదు. ఇప్పుడు జర్మనీ, జపాను, గాజులే యెచ్చటజూచినను దొరకుచున్నవి. కాశీబొట్లని మెరయు బొట్టులు స్త్రీలు కొని వాడుచుండిరి. ఇప్పుడు కాశీకావడి, యమపటములు, కాశీబొట్లు, నెందును గానరావు. ఇచ్చట మంచిరకము అత్తరులు, సువాసనద్రవ్యములు దొరకును.

కాశీయందున్నతమైన యిండ్లు ఎన్నో అంతస్తుల మేడలు గలవు గాని ఒక్కటి రెండు పెద్దవీధులుతప్ప తక్కినవన్నియు మిగుల చిన్నసందులు. ఒక్కొక్కప్పు డాసందులయందు నడచునప్పుడు దుర్వాసనయు విశేషముగా నుండును. ఎదురుగా నెవరైన పశువు లు వచ్చుటతటస్థించిన యెడల ప్రమాదకరము. ఇంక గంగ గట్టున భరతఖండమునం గల మహారాజులందఱు కొక్కొక్క భవనము ను కట్టియున్నారు. కొందఱు ధర్మసత్రములను, కొందఱు విద్యా ర్థులకు భోజనసదుపాయములను గల్పించియున్నారు. రాజులును సామాన్యులునుగూడ మిగుల పుణ్యప్రదమని పేరుగాంచిన కాశీలో దమ తలయొక దేవాలయమును గట్టించుటచే నిప్పటికి కాశీనగరమున రెం డువేల దేవాలయములకన్న హెచ్చుగా నుండవచ్చును. గంగయొడ్డు న ప్రతిప్రాతఃకాలము వేలకొలది స్నానములకు విచ్చేయుదు రు. ఎందఱో కాశిలో మరణించిన పుణ్యమని అంత్యకాలమునకు వేచియుండి అచ్చటనే కాపురము లేర్పఱచుకొందురు. సాయంప్రా సమయములందు సర్వదా గంగయొడ్డునగల ఘాటుఘట్టములయం దు పురాణపఠనము, హరికథాకాలక్షేపము, శాస్త్రప్రసంగము, మొదలగునవి జరుగుచుండును. అవి వినుటకు చాలమంది నిచ్చే యుటచే కన్నులపండువగా, హృదయానందకరముగా నుండును.

విశ్వవిద్యాలయ విద్యార్థులు గుంపులుగా సాయంసమయము లందు గంగానదిలో యీతనేర్చుకొనుటకు, నీటిలో మునుగు వారిని రక్షించు నులుపులు నేర్చుకొనుటకు, వచ్చుచుందురు. కా లేజివిద్యార్థినులు సీతాకోకచిలుకలవలె నందముగా రంగువస్త్రము లుదాల్చి గంగపై నౌకావిహారము (Boat shire) నకేగించుట

సర్వసాధారణముగా గాంతుము. ఇచ్చట హిందీభాష మిక్కిలిగా వాడుదురు. పురోహితులు, దుకాణదారులు, తెలుఁగునచ్చినవారును గలరు.

గంగానదియందలి పవిత్రజలములచే ముక్తి నొందుదుమని హిందూపౌరులు నమ్ముటయేగాక, అనీటియందలి ప్రభావమేమోగాని యనేక పరదేశవాసులు, చాలసారులు శాస్త్రపరిశోధనలు చేసి గంగాజలమున నేదో బలవత్తరమైన క్రిమి నిర్మూలనాశక్తి విశేషముగా గలదనియు, తీవ్రతరమైన కలరాపురుగునుగూడ ఆరుగంటలవేళలో నశింపఁజేయఁగలదనియు, సిద్ధాంతపఱచియున్నారు. గంగాజల మెంతకాలము మనను నిలువజేసియుంచినను కొంచెమైనను చెడకయుండుట ప్రత్యేకవారు నెఱుంగుదురు. కాని, చెంబులలో బోసినగంగ కాశీచెంత పట్టినదనిమాత్రము భ్రమపడరాదు. ప్రయాగచెంత (Allahabad) గంగపూజచేసి గంగను కావలసిన పాత్రలలో సీలుచేసి నిలువచేయుదురు. కాశీలో 9 మాసములుంచవలెనని చెప్పుదురు. అట్లువీలులేనివారు 9 గంటలైనను ఉంచవలెనట.

సారానాథ్.

"ఋసి.పట్టణము", "మృగదావము" అని పూర్వనామములుగల "సారానాథ్" అని పిలువఁబడు ఊరు కాశీపట్టణమున కైదారు మైళ్లదూరములోనున్నది. ఈపేరచ్చటి సారనాథ దేవాలయముండుటచేగలిగినది. ఇచ్చట గౌతమబుద్ధుఁడు తొలుదొల్ల

మతప్రచారమున కారంభించి అయిదుగురు శిష్యులను సంపాదించెను. దీనిని మహాపుణ్యక్షేత్రముగా బౌద్ధులెంచుదురు. క్రీస్తు. 250 సం॥న అశోకమహారాజు గౌతమబుద్ధుని దర్శింప నిచ్చటి కేతెంచిన వృత్తాంత మచ్చటి ప్రస్తరము ముక్కలుగా పడియున్న పెద్ద నల్లచలువరాతి స్తంభముపై చెక్కఁబడియున్నది. చీనాదేశ యాత్రికులగు "ఫాహియాను", "హుయ్యనుత్సాంగు", అనువారు, 5 వ, 7 వ, క్రీస్తుశకాబ్దములలో "సారానాథ్" నకు వచ్చి వ్రాసిన వృత్తాంతములను బట్టి మఱికొన్ని విశేషములు తెలియఁబడుచున్నవి.

ఇచ్చట నూతనముగా నిర్మించిన తెల్లచలువరాతి దేవాలయమున ప్రస్ఫుటముగు చెక్కఁబడిన బుద్ధదేవుని పుణ్యవిగ్రహము సందర్శింపఁదగినదిగానున్నది. సారానాథ్ చెంత [illegible] దేవాలయ స్థలచిహ్నములు, చిత్రప్రదర్శనశాలలోని [illegible]ైన పుణ్య చిహ్నములు, కడు రమణీయముగా నున్నవి. [illegible] స్తంభమొకటి మిక్కిలి యున్నతముగను, [illegible] బుద్ధుని నాటినుండియు నున్నదని చెప్పుదురు.

సుపర్శ్వుఁడు, పరేశనాథుఁడు, మొదలగు జైనతీర్థంకరులు పుట్టినస్థలమని జైనులుగూడ కాశిని పుణ్యస్థలముగా నెన్నుచున్నారు. క్రీస్తుపుట్టుకకు పూర్వమును, తరువాత నాలవశతాబ్దము నకు కాశీ, బౌద్ధ, జైన, మతస్థులక్రిందనున్నను, ఆరవశతాబ్దమున హిందూమతమునకు మరల తిరిగెను. ఎనిమిదవశతాబ్దమున శంకరాచార్యులవారు అద్వైతమత సిద్ధాంతములను, సారానాథ్ యొద్దనున్న పెద్దమఱ్ఱిచెట్టుక్రింద ప్రబోధముగావించెను. ప్రజలంద

ఖాతని ప్రసారోధమువిని మరల హిందూ మతస్థాపనముగావించి కో నెలలు, గుళ్లుకట్టి, పూజలు పునస్కారములు ప్రారంభించిరి. అందుచే బౌద్ధులకును బుద్ధునియవతార పురుషునిగా సంగీకరించిన హిందువులకును, సారానాథపురము పుణ్యప్రదయాత్రాస్థలమని చెప్పగలము.

గయ.

హిందువులకు గయ గొప్ప పుణ్యక్షేత్రము. ఇచ్చట శ్రాద్ధ విధులు నడపించినవారు ప్రతిసంవత్సరము పెట్టు తద్దినములు మాని వేయవచ్చును. ఇది మంచి ఉపయుక్తమైనయేర్పాటు. శ్రీ మహావిష్ణుని పాదకమలము రజితఫలకమున విరాజిల్లు స్థానమున కట్టిన గొప్ప దేవాలయముగుటచే నాదేవాలయము "విష్ణుపాద" మని పేర్కొనబడుచున్నది. పవిత్రమైయిన విష్ణుపదమంటి, గ యానువిులు చెప్పిన శ్రాద్ధవిధులు నడపించి, తద్దినములు సరిగా ముందు పెట్టబడునో లేదో యను సంశయముకలవారు, స్వపిండ ప్రధాన మచ్చట తమంత దామే గావించుకొని, నిశ్చింతగా నుండవచ్చును.

రామశిల కొండకేగు దారిలో "టికారీ" రాజుగారు కట్టించి న పెద్ద సత్రము చూడదగును. అనతిదూరములోనున్న "బ్రామ యోని" కొండలు, అక్షయవటము, కూడ యాత్రికులు చూడ వలసినవి.

బౌద్ధులకీక్షేత్రము మిక్కిలి గొప్పది. సిలోను, బర్మా, నేపా

శము, టిబెట్, మొదలయిన దూరదేశములనుండి సహితము బౌద్ధులిచ్చటికి వేనవేలు సదా వచ్చుచునేయుందురు. టిబెట్ లోని బౌద్ధమతాధిపతులలో గొప్పవాడగు "తాషిలామా" 1905 వ సంవత్సరమున నిచ్చటకు విచ్చేసెను.

బుద్ధగయ, రైలుస్టేషనున కేడుమైళ్లదూరములో నున్నది. దశావతారములలో నొకడుగా పరిగణింపబడిన బుద్ధుని పవిత్ర చింతనలకు తావైన బోధివృక్షము దర్శింపదగినది. ప్రపంచమంతటిలోను పుణ్యవంతమయిన స్థలమేదియని లోకులందరిని యడిగి చూచిన బుద్ధగయయేయని చెప్పుటకు వీలగునదిపోని యొక గొప్ప ఆంగ్లేయుడు వ్రాసియున్నాడు. క్రీ॥ శ॥ 629 వ సంవత్సరమున హ్యూఎనుత్సాంగను చీనాయాత్రికుడు ఈపవిత్రస్థానమును గూర్చి వ్రాసియున్నాడు.

బుద్ధుడని పిలువబడు గౌతముడు మహారాజభోగములను చిన్నతనముననే ప్రపంచవిషయములు వదలుకొని, శుద్ధోదనుని కు చిన్నకుమారుని, ఎంచి పెండ్లియాడినట్టి సహధర్మచారిణి యగు యశోధరను, విశేషరాజ్యసంపదలను, స్వేచ్ఛగా ప్రాయముగా వదలి, ప్రపంచము నుద్ధరించు దలంపున సన్యసించి న మహానుభావుడు. ఆతని క్రొత్తమతము ననేకులు సహిత మాతనికాలముననే యవలంబించిరి. ప్రపంచమునందంతటను బౌద్ధమతస్థులున్నారు. చీనా, జపాను, బర్మా, మొదలగు దేశములందు హిందువులను గౌరవముగా జూచు కారణమిదియేగదా. తొలుత నశోకచక్రవర్తి బోధివృక్షము నరికించి తరువాత పశ్చాత్తప్తుడై పాలతో మరల నావృక్షమూలమునుండి యొకచెట్టు

ను బెంచి, "సంఘమిత్ర" యను తనకుమార్తెను సిలోనుకుబంపి "యనిరుద్ధపురము" న నేటికి నున్న బోధివృక్షమును నాటించెనని చెప్పుదురు. అశోకచక్రవర్తి బౌద్ధుఁడై యీమతము ను మిక్కిలి ప్రబలముగావించెను.

కలకత్తా.

ఆంగ్లేయ పరిపాలనముక్రింద చిరకాలము హిందూదేశమునకు ముఖ్యపట్టణముగా నుండిన కలకత్తానగరము "సౌధ నగరము" ని (City of Palaces పిలువఁబడుచున్నది. కాళికాదేవిగుడివల్ల ప్రాముఖ్యతగన్న కాళీఘట్టమే కలకత్తాయని తెలియనగును. హుగ్లి నదిరెుడ్డునఁగల చిన్న పల్లెగానుండిన కలకత్తానగర మతిత్వరితముగా విజృంభించి మహానగరమయినది. ఈస్టిండియాకంపెనీలో ఉద్యోగియైన "జాబ్ చార్నక్" అను ఆంగ్లేయుఁడు 1686 సం॥న అప్పటి నవాబుచే తరుమఁబడియు, 1690 సం॥న మరల వచ్చి యిప్పటి కలకత్తానగరమునకు కారణభూతుఁడయ్యెను. పోర్చుగీసువారు, డచ్చివారు, ఫరాసువారును, అటుతరువాత నాంగ్లేయులు నీనగరమున నొకరితరువాత నొకరరుగుదెంచి హుగ్లీనదిద్వారా బంగాళాదేశపు వ్యాపారమంతయు చేఁజిక్కించుకొనిరి. గోవిందపురమను చిన్నగ్రామమున తొలుత 1686 సం॥న "జాబ్ చార్నక్" కాలుపెట్టెను. "సుతనూతి," "గోవిందపూర్," "కాళీక్షేత్ర" అను చిన్నగ్రామములు మూఁడును గలసి క్రమముగా నిప్పటి కలకత్తాయై విజృంభించెను.

"ప్లాసీ" (1757 సం॥) యుద్ధము జరిగినతరువాత "మీర్ జాఫర్" అను నవాబు ఆంగ్లేయులకు 24 పరగణాలనంటుఁ జమీందారీయు, కలకత్తాపురమును, ప్రక్కనున్న కొన్ని గ్రామములును, ఉచితముగా నిచ్చివేసెను. బ్రిటిషురాజ్యములో చేరినదగు కలకత్తా, ప్రపంచమందలి గొప్ప నగరములలో నొకటి. ఇదియొక గొప్ప వర్తకస్థానము. తేయాకు, జనపనార, నగ్గెఁ మిచ్చోటు మిక్కిలి విరివిగా జరుగును. 1727 వ సం॥ నుండి కలకత్తా మిగుల నభివృద్ధిగాంచినది.

ఈనగరమున జూడవలసిన వెన్నో గలవు. వేసవిలో జనము స్నానముచేయుటకు స్నానఘట్టము లున్నవి. గవర్నరుజనరలుగా నుండిన లార్డు ఆక్లండుగారి చెల్లెలిపేర "యీడెన్" గార్డెన్సు అని పిలువఁబడు మనోహరారామము విహరింపఁదగినది. దీనియం దరకుమైళ్ల విస్తీర్ణములో నిర్మింపఁబడిన "పార్కు" మైదానము చూడ నందముగాను, విశ్రాంతి నొనంగు సౌఖ్యప్రదస్థలముగను ఉన్నది. "ఫోర్టు విలియమ్" అను నాంగ్లేయులకోట చూడఁ దగినది.

"రాయల్ బొటానికల్ గార్డెన్సు" హుగ్లీనది దక్షిణతీరమున "శిబిపూర్" వద్దనున్నది. 272 యకరముల విశాల విస్తీర్ణములో విరాజిల్లుచున్న యీ యందమగు ననేక వృక్షసంతతుల తో నొప్పు తోటలు, మిక్కిలి యందమైనవియు, జూచి యానందింపఁదగిన సృష్టివిషయములుగలవియు నగుటచే, తప్పక వింతలను పరిశీలింపవలయునని విన్నవించుచున్నాము. ఈతోటలో మిక్కిలి ప్రఖ్యాతిగన్న మఱ్ఱివృక్షము ఎనుబదియైనిమిదడుగుల

యెత్తుగలిగి, వేయి చదరపుటడుగుల విస్తీర్ణ మాక్రమించియున్నది, యాశ్చర్యముగొల్పును.

హైకోర్టు భవనములు, వైస్రాయిగారు పూర్వము వసించుచుండి యిప్పుడు బెంగాల్ గవర్నరుగా రాక్రమించియున్న గవర్నమెంటు హౌసు, పట్టణమునకుత్తరముగా గొప్ప పనివానితనము జూపఁబడిన జైనుల పరశురామదేవాలయము, కాళీఘట్టమునఁగల కాళికాలయము, "ఇండియన్ మ్యూజియం" అను స్థలములు జూడదగినవి. అనేక భక్తులచే నిత్యము సందర్శింపబడుచున్న ప్రఖ్యాతమగు కాళికాలయము దర్శించుట ఫలప్రదము.

మహారాణీ విక్టోరియా జ్ఞాపకార్థము నిర్మింపఁబడిన "విక్టోరియా మెమోరియల్ హాల్" తెల్లమార్బిల్ ఱాళ్లచే నత్యంత యందముగా నిర్మింపబడినది. ఇచ్చట శిలానిర్మితవిగ్రహములు, రంగులతో చిత్రింపఁబడిన పటములును, చరిత్రాంశములను దెలుపు సంపుటములు కలవు.

పలువిధముల పక్షులు, రకరకముల వృక్షములు, సరిసృప జలవిహంగ జంతు సంతానములు, నెన్నో వింతమృగములు, భయంకర వనమృగములు, కిచకిచలాడు కోతులు, కొండచలువలు, లేళ్లు, దుప్పులు, నింక నెన్నోవిధముల సృష్టియందలి ప్రాణికోట్లు, వాని సహజస్థితులయందు గన్పించి యద్భుతామోదములను జూపరులకు గల్గించు "జూలాజికల్ గార్డెన్సు," కలకత్తాలో "ఆలీపురము"న 40 యకరముల స్థలములోనున్నవి.

"న్యూమార్కెట్" అని పిలువఁబడు "హాగ్ మార్కెట్," లో మనకు కావలసిన యన్నివస్తువులు నమ్మబడును. "డమ్‌డమ్"

పై పు కలకత్తాకు చెంత "వాయువిమానస్థానము" కలదు. ఇంగ్లండునుండి ఆస్ట్రేలియాకు పోవు వాయువిమానములు ఇచ్చట విమానము లాగుచుండును. ఆకాశవాణి ప్రసారస్థానము మిచ్చట యొకటికలదు. (Radio Broadcasting Station.)

ఇవిగాక, అన్నివిధముల ఆటలకు, గుర్రపుపందెములకు, సినిమాలలో పడవలపందెములకు, బంతులాటలకు, సన్నిస్థలములు చుట్టుపట్ల గలవు. నాటకములు, సినిమాలు, ఆటలు, ప్రదర్శనములు న్నెల్లప్పుడు చూపబడుచుండును. ఇంకను చూడదగినవి "మల్లిక్ ప్యాలస్," అను భవనము కలదు. ఇందు తైలవర్ణ చిత్రాలను, "ప్లాస్టరు ఆఫ్ ప్యారిస్" అను బానితోను చేసిన సజీవకళలతోడి మనోజ్ఞ స్త్రీపురుషవిగ్రహములు, చిత్రపటములు, మొదలయినవున్నవి.

శ్రీ జగన్నాథము.

పూరీయను నామాంతరముగల శ్రీజగన్నాథము సర్వమతములవారికి పుణ్యతీర్థము. ఇచ్చట కులభేదములేక బ్రాహ్మణులును, బ్రాహ్మణేతరులును పంక్తిభోజనముచేయుట దోషముకాదు. మహాప్రసాదము సేవింపవలసినప్పుడు బ్రాహ్మణేతరుడిచే వండినదైనను ద్వేషించక బ్రాహ్మణుడు భక్తితో కులనియమము విడిచి స్వీకరించు టాశ్చర్యముగానుండును.

జగన్నాథుడను శ్రీకృష్ణుండిచ్చటదైవము. శేషుని యవతారమైనట్టి బలరాముడు శ్రీకృష్ణునియన్న బలరామస్వామియు, వీరిరువురు

గుండిచాతోటలును, కృష్ణునిభక్తుఁడగు పాండవమధ్యముని ప్రియభార్య యగు సుభద్రాదేవియు, నిచ్చట శ్రీకృష్ణునితోకూడ పూజింపఁబడుచున్నారు. ఇచ్చటి గొప్పరథోత్సవము ఆషాఢశుద్ధ విదియ నాఁడు ప్రతియేట జరుగును. బలభద్ర సుభద్రలకుకూడ మరికెండు రథములు నడుపుదురు. భక్తిగల హిందువు లన్ని దేశములవారు సరిసమానముగా తాళ్లనుబట్టి రథము లాగుదురు. అట్లొనర్చుటవలన పుణ్యమని తలంపఁబడుచున్నది. జనసంకులమున భక్తి మైమఱచియుండుటచే ప్రజలలో కొందఱు సాధారణముగా ప్రమాదవశమున మృతినొందుటయు గలదు.

జగన్నాథమున పూజారులు పండాలనంబడుదురు. శ్రీజగన్నాథుని యున్నదేవాలయము “బారాదండా” యనంబడు విశాలమగు వీధిలోనున్నది. ఇది 800 సం॥ క్రిందట కట్టబడినది. ఇరువది యడుగుల యెత్తుగల ప్రాకారగోడ చుట్టును గలిగి విశాలమైన రెండు ద్వారములతో నీదేవాలయమున్నది. లోపలిభాగమున పదునొకండడుగుల దూరములో రెండవచుట్టుగోడలుగలవు. మొదటిప్రాకారములో భోగమండపమున్నది.

జగన్నాథమునకు పదిమైళ్ల దూరములో శ్రీకృష్ణుని శిలావిగ్రహము “సాక్షిగోపాల్” వద్ద “సత్యవాది” యనుచోటకలదు. చెఱువుప్రక్కనున్న యీదేవాలయము నీటిలో ప్రతిఫలించుచు నందముగా గనిపించును.

సింహాచలము.

కొండపైనున్న సింహాచలగ్రామమున వరాహనృసింహస్వామి దేవాలయ మనేకవందల సంవత్సరములక్రిందట నిర్మింపబడినది. ఇచ్చటి యద్భుతమైన జాతిచెక్కడపు విన్నాణము గాంచి యిది దేవనిర్మాణమని భక్తులును, సామాన్యప్రజలును నమ్ముటయం దాశ్చర్యములేదు. శ్రీమహావిష్ణువు మూఁడవయవతారమగు ఆది వరాహమూర్తియు, నాల్గవయవతారమగు నరసింహమూర్తియు, నిచ్చట నైక్యమునొంది వరాహనృసింహమూర్తియయ్యెనని తలంచుచున్నాము. ఇది యిట్లుండ, ఇది మొదట శైవక్షేత్రమనియు, కొంతకాలముక్రిందట వైష్ణవమతావలంబకులు విష్ణ్వాలయముగా మార్చిరనియుఁ జెప్పుదురు. ఇందుకు తార్కాణముగా నిచ్చటి నిజస్వరూప మొకవిధముగా శివలింగ సామ్యముగానుండి, కొంచెము వరాహరూపమున శిరోభాగము మాత్రము చెక్కఁబడియున్నది. వైశాఖమాసమున జరుగు గంధపుఒలుపు నాఁటి యుత్సవదినమున, నిజస్వరూపముఁజూడ నచ్చట కొంచెము నీరుచిమ్ముచుండును; దానికి విష్ణుభక్తులిట్లు చెప్పుదురు. వరాహరూపమునందున్న విష్ణుమూర్తిని పాండవమధ్యముండగు అర్జునుఁడు బాణముతో గట్టిగా గాయమునుండి చిమ్ముచున్న నెత్తురే నీటిరూపముగా నిప్పటికిని నిజస్వరూపదర్శనము నాఁడు కనంబడుననియందురు. ఆదివరాహమూర్తి విష్ణువేయైనను, కిరాతునితో వరాహమునకై పోరాడిన అర్జునుఁడు, శివునితోమాత్రమే యుద్ధమొనర్చెనని భారవి కిరాతార్జునీయమువలనను పురాణములవలనను తెలియుచున్నది. శివకేశవభేదములు దొలఁగింప భగవంతుఁ డిచ్చటమాత్రమే ద్వి

రూపస్వామియై యవతరించుటచే, నీక్షేత్ర మన్ని క్షేత్రములకన్న మిన్నయని యెంచుచున్నాము. ఈదేవాలయ ధర్మాధికారులు విజయనగరము మహారాజులుంగారు. దేవాలయాదాయము సంవత్సరమునకు లక్షపై గానుండును. కొంతకాలముక్రిందట మహాకీదంశువారు దోపిడులుచేయునప్పు డీదేవాలయము ధ్వంసముచేయఁబోవ, భగవంతుఁడు విశేషముగా తుమ్మెదలను గల్పించి శత్రువులను విశాఖపట్నము చేరుచనున్న తుమ్మెదల మెట్టవఱకు వెన్నాడెననియు చెప్పుదురు తుమ్మెదలమెట్ట నేటికాలమున విశాఖపట్టణ హిందూస్మశానముగా నున్నది.

విశాఖపట్టణమునకు పదిమైళ్ల దూరములోనున్న సింహాచలమునకు ప్రతిదినము బస్సులు రైల్లుపోవుచుండును. స్టేషనునుండి కొండవఱకు మూఁడుమైళ్లుండును. కొండదిగువ "అడివారమ" ను నొకగ్రామమును, అందముగు వివిధఫలపుష్పభరితవనములును, కొండనుండి క్రిందికి జలజల ప్రవహించు నీటిధారలును గలవు. కొండపై "సింహాచలమ" నఁబడు గ్రామము గలదు.

శ్రీకృష్ణదేవరాయలు కటకము జయింపవచ్చినప్పు డీదేవునిదర్శించి విలువగల ముత్యాలహారములు, రత్నాభరణములు నొసంగెను. దేవాలయమున ప్రతి తూటిస్తంభమునను మంచిచెక్కడపు పనివానితనముగల ప్రతిమలు, లతలు, జిలుగులు కలవు. కొండపై కెక్కుట కిరుప్రక్కల రెంపు మెట్లదారులు గలవు. అందు మాధవధార దారికన్న, నడివారముపై పునఁగల దారి మిక్కిలి నదుపాయమైనది. అందు పదునొకండువందల ఇరువదిమెట్లుగలవు. మాధవధారచెంత మాధవస్వామి దేవాలయమును, మంచినీటిధా

రలును గలవు. ఇచ్చటికి మాఘమాస భానువాసరము లందు స్నానమాడ తీర్థవాసు లేతెంతురు.

కొండకిరుప్రక్కల సానువులయందు దరంటి, పనస, అనాసపనస, కొబ్బరి, గులాబి, చెట్టు సంపెంగ, మల్లి, మొదలగు తోటలు మిక్కిలి మనోహరముగా గానవచ్చును. ఇచ్చట విశేషముగా కొండయంతటను నీటిధారలుండుటచే మండువేసవియందును కడు చల్లగానుండును. చెట్టు సంపెంగ యనంబరగు పచ్చని బంగారువన్నె గల మంచివాసనలు వెదజల్లు పుష్పము లిచ్చట విశేషముగా గల రకును, గులాబి, ఎఱ్ఱఅరంటి, తోటలుమిగులను. అనాసపనస పొదలు కొండసానువులపై వరుసలుదీర్చి యిచ్చట మనోహరముగా నాటబడి కన్నులకింపుగా గనంబడును. మాఘవేసవిలో పక్వమునకు వచ్చు నీపండ్లజాతి స్వారస్యముగా ననుభవయోగ్యమైయుండును. ఇవి అజీర్ణవ్యాధిగలవారికి పరమౌషధమని చెప్పవచ్చును.

పూర్ణయాత్రా స్పెషల్ ట్రియిను ప్రయాణీకులు సింహాచల ముచెంత దిగి ప్రయాణము పూర్తి చేసుకొనవచ్చును. తక్కినవారు వాల్తేరు చేరగనే తీర్థయాత్రాపర్యటనము సంపూర్తియైనదని తెలిసికొనవలెను.

సంపూర్ణము.